

16లో...

## రైతులకు నేస్తం....కూలీల కు వరం ఉపాధిహామి పథకం


# నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 20, మార్చి 2023 | 16 పేజీలు


# అకాల వర్షంతో.. అన్నదాత ఆగం



శనివారం రాత్రి భీభత్సమైన గాలి ఉరుములతో వడగండ్ల వాన కురిసి రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. వరి, మామిడి తోటలు బాగా దెబ్బతిన్నాయి. పొట్టకు వచ్చిన వరి పంటకు రాళ్ల వర్షం రావడంతో వరి పక్కున పగిలి రాళ్ల వాన తాకిడికి గింజలు పగిలి తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడిన రైతులు పొలాల వద్దకు వెళ్లి రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. సూర్యాపేట, జనగాం ప్రధాన రహదారిపై రోడ్డు సూచికలు చూపే హోర్డింగ్‌లు కూలడంతో వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కొన్ని గ్రామాలలో ఇండ్ల పై కప్పు లేచిపోయి నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ నిలిచిపోయి ఆదివారం మధ్యాహ్నం వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.









8లో..

- 24 గంటల్లో రెండుసార్లు భారీ వడగండ్ల వర్షం
- నేల రాలిన మామిడి కాయలు
- దెబ్బతిన్న వరి పంట
- గోడ కూలి 20 గొర్రెలు మృతి
- విరిగి పడ్డ చెట్లు

---




- అరకొర నిధులతో మండల పరిషత్ కార్యాలయాల్లో అవస్థలు
- మండల జనాభాకనుగుణంగా కేటాయింపు
- నిధుల శాతం పెంచాలి

# నిర్వహణా.. భారం

గ్రామాల అభివృద్ధి తద్వారా దేశాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకం. పరిపాలనా సౌలభ్యం నిమిత్తం మాండలిక వ్యవస్థను 1987లో ప్రవేశపెట్టారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టి గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడ్డారు. గ్రామాల అభివృద్ధిపైనే దేశ అభివృద్ధి ఆధారపడింది. ఒక్కొక్క

2లో...

**నడిగూడెం, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయాల నిర్వహణకు అరకొర నిధులు కేటాయించడంతో అధికారులకు కార్యాలయాల నిర్వహణ భారమైంది. సంవత్సరానికి 10 శాతం కార్యాలయ నిర్వహణకు నిధులు కేటాయిస్తే ఏ మూలకు సరిపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిధులు కూడా 15వ ఆర్థిక సంఘంలో భాగంగా అన్‌టైడ్ నిధులు 10 శాతం ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నిర్వహణకు సరిపోక చేతుల మీదుగా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు అధికారులు అంటున్నారు.

# అందని ద్రాక్షగా.. ఆరోగ్య సేవలు

**గుండాల, ప్రభాతవార్త :** పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని బృహత్కర లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సేవలను విస్తరిస్తుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలరాతలు మాత్రం మారడం లేదు. ఏళ్ళు గడిచిపోతున్నా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగస్తుల ఖాళీలను భర్తీ చేయడానికి సంబంధిత అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని

- అవస్థలు పాలవుతున్న పల్లె ప్రజానీకం
- ఏళ్ళ తరబడి పోస్టులన్నీ ఖాళీలే
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- సాయంత్రం నాలుగు దాటితే తాళాలే..

2లో...



# నిర్వహణా భారం

**(మొదటి పేజీ తరువాయి..)**

మండల పరిషత్ పరిధిలో 15-20 గ్రామాల వరకు ఉన్నాయి. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. సదరు పనులు సమర్థవంతంగా అమలు జరిపేందుకు మండల పరిషత్ ఆధ్వర్యంలో అధికారులు చర్యలు తీసుకుంటారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడడంలో మండల స్థాయిలో మండల పరిషత్‌లు ప్రధాన భూమిక వహిస్తాయి. ప్రభుత్వం వివిధ పథకాల నుండి అభివృద్ధి నిధులు ప్రతి ఏటా మంజూరు చేస్తుంది. వాటిని ఖర్చు చేయడంలో ఒక వైపు అధికారులు, మరో వైపు ప్రజాప్రతినిధులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయాల నిర్వహణకు అరకొర నిధులు కేటాయించడంతో అధికారులకు కార్యాలయాల నిర్వహణ భారమైంది. సంవత్సరానికి 10 శాతం కార్యాలయ నిర్వహణకు నిధులు కేటాయిస్తే ఏ మూలకు సరిపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిధులు కూడా 15వ ఆర్థిక సంఘంలో భాగంగా అన్‌టైడ్ నిధులు 10 శాతం ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం, పంచాయితీరాజ్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నిర్వహణకు సరిపోక చేతుల మీదుగా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు అధికారులు అంటున్నారు. మండల జనాభాకు అనుగుణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయిస్తారు. తక్కువ జనాభా ఉన్న మండలాల్లో ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ 10 శాతం నిధులు మండల పరిషత్ కార్యాలయాల నిర్వహణకు సరిపోవడం లేదంటున్నారు. మూడు నెలలకొకసారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు జరుగుతాయి. ఎంపిలు, ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు, ఎంపిపిలు, జడ్పీటీసిలు, ఎంపిటిసిలు, మండల పరిషత్‌ల పరిధిలోని ఏడు శాఖల అధికారులు హాజరవుతారు. ఇందుకు అయ్యే ఖర్చు 10 శాతం నిధుల నుండి వెచ్చించాలి. ఈ క్రమంలో సంవత్సరంలో నాలుగు పర్యాయాలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తే ఎంత ఖర్చు వస్తుందో ప్రభుత్వమే గుర్తించాలంటున్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు సమావేశాలకు హాజరైతే ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలి. అవి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. నెలకు ఒక్కొక్క మండల పరిషత్ కార్యాలయానికి విద్యుత్ బిల్లులు రూ. 5 వేల వరకు వస్తుందంటున్నారు. సదరు విద్యుత్ బిల్లులను కూడా 10 శాతం నిధుల నుండే చెల్లించాల్సి ఉంటుంది. సకాలంలో బిల్లులు చెల్లించకపోతే ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసిన దాఖలాలు లేకపోలేదు. కార్యాలయాల్లో కంప్యూటర్స్, ప్రింటర్స్ చెడిపోయినా లైట్లు, ఫ్యాన్లు పనిచేయకపోయినా మరమ్మత్తులు అన్‌టైడ్ నిధుల నుండే వెచ్చించాలి. ప్రతి కార్యాలయంలో విద్యుత్ మోటార్లు ఉంటాయి. ఒక్కసారి కాలిపోతే మరమ్మత్తులు జరిపించాలంటే కేటాయించిన నిధులు సరిపోని పరిస్థితి. కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది మినరల్ వాటర్ తెప్పించుకుంటారు. స్టాంప్ పోస్టేజి, జాతీయ పండుగల వేడుకల నిర్వహణ, ప్రముఖ జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు ప్రతి ఏటా కార్యాలయాల్లో నిర్వహిస్తారు. ఇందుకు అయ్యే ఖర్చు కూడా సదరు నిధుల నుండే కేటాయించాలి. ఎంపీడీవో, ఎంపీవో, సూపరింటెండెంట్ డిపార్టుమెంట్ ఇచ్చిన సెల్‌ఫోన్‌ల బిల్లులు కూడా ఈ 10 శాతం నిధుల నుండే చెల్లించాల్సి ఉంటుంది. ఇచ్చే 10 శాతం నిధులు ఫోన్‌ల బిల్లులకే సరిపోతున్నాయని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు కార్యాలయాల సమాచారం నిమిత్త ం లేఖలు అధికారులకు పంపుతారు. తిరిగి సమాధానం పంపేందుకు కావాల్సిన కాగితాలు, పోస్టేజి ఖర్చులు కొన్ని సందర్భాల్లో అధికారులే చేతుల నుండి ఖర్చు పెట్టాల్సి వస్తుంది. స్టేషనరీ, వార్తా పత్రికల బిల్లుల ఖర్చులు కూడా భరించాల్సి వస్తుందంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షులు మండల స్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా పర్యటిస్తారు. అందుకు నెలకు రూ. 4330 ఇవ్వాల్సి ఉంటుంది. కేటాయించిన 10 శాతం నిధులు సంవత్సర కాలం పాటు కార్యాలయాల నిర్వహణకే సరిపోకపోవడంతో మండల పరిషత్ అధ్యక్షులకు ఎలా ఇవ్వాలో అర్థం కావడం లేదని అధికారులు అంటున్నారు. ఈ 10 శాతం నిధులు కూడా 2021-22 నుండి ఇస్తున్నారు. అంతకు ముందు కొంత కాలం మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. కనీసం నెలకు రూ. 10 వేలు కేటాయిస్తే కార్యాలయాల నిర్వహణకు ఇబ్బంది లేకుండా ఉంటుందంటున్నారు. లేని పక్షంలో అధికారులే జేబుల నుండి స్వంతంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొంటుంది. నిర్వహణ ఖర్చులు పెంచాలని గతంలో ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు సూచించారు. అందులో భాగంగా 10 శాతం నిధులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ పెరుగుతున్న నిర్వహణ ఖర్చులకు ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయాలు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కూడి ఉన్నందున నిర్వహణ ఖర్చులు ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# అందని ద్రాక్షగా ఆరోగ్య సేవలు

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు అందుకునేది. ఇటువంటి పీహెచ్‌సీ గత దశాబ్ధ కాలంగా పోస్టులన్నీ ఖాళీగా ఉండడంతో ఇక్కడ ఇపల్లె ప్రజానీకానికి వైద్య ఆరోగ్య సేవలు అందని ద్రాక్షలా మారాయి. ఇదిలా ఉండగా ఈ పీహెచ్‌సీ పరిధిలో 8 సబ్ సెంటర్లు ఉండగా వాటి పరిధిలోని పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉండడంతో రెండవ ఏఎన్ఎం సిబ్బందితో వైద్యాధికారులు విధులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి తోడు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 33 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా 14 మంది సిబ్బందితోనే ప్రస్తుతం నెట్టుకొస్తున్నారు. అసలే సిబ్బంది ఖాళీలతో సతమతమవుతుంటే ఉన్న సిబ్బందులో ఇద్దరిని డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో సేవలు వినియోగించుకుంటున్నారు. వాస్తవంగా నైట్ వాచ్‌మెన్, అటెండర్, స్వీపర్ లేకపోవడంతో స్థానిక వైద్య సిబ్బంది నరకయాతన అనుభవిస్తున్నారు. కనీసం దవఖానికి అత్యవసర సేవలు పొందడానికి వస్తే సాయంత్రం నాలుగు దాటితో ఈ పీహెచ్‌సీ తాళం పడుతుండడంతో బాధితులు ఎటు పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఒకపైపు పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా క్షేత్రస్థాయిలో విస్తరణ దిశగా అడుగులు వేస్తుంటే గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంది. గతంలో ఉన్న 24 గంటల వైద్య సేవల వసతులు లేకపోవడంతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు ందుతున్నాయి. పురిటి నొప్పులతో స్థానిక వైద్యఆరోగ్య కేంద్రానికి వైద్య ప్రాంతమైన జనగామ, తిరుమలగిరి, హనుమకొండ, భువనగిరి, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు ప్రైవేటు వాహనాలను పెట్టుకుని వెళ్ళి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందుతున్న సంఘటన ఈ ప్రాంతంలో కో కొల్లలుగా ఉన్నాయి. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే ప్రాంతంల్లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను విస్తరిస్తుందే తప్ప గ్రామీణ ప్రాంతంలోని పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను విస్తరించే దిశగా ప్రయత్నాలు జరగకపోవడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు వైద్య సేవలు పొందడానికి జేబులకు ఖాళీ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల రాష్ట్ర వైద్యాధిక శాఖ మంత్రి యాదగిరిగుట్టకు వచ్చిన




సందర్భంలో స్థానిక ఎంపీపీ, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎమ్మెల్యే సహకారంతో గుండాల ప్రాథమిక ఆరోగ్య సేవలను విస్తరించాలని విన్నవించుకున్నారు. దీనిపై మంత్రి సైతం సానుకూలంగా స్పందించిన స్థానిక వైద్యఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భర్తీ చేయడానికి సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం కాకుండా డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల సేవలు అందిస్తున్న సిబ్బందిని సైతం తిరిగి రిలీఫ్ చేయడం లేదు. పురిటి నొప్పులతో వచ్చే తల్లులు మాత్రం పుట్టడి కష్టాలు మాత్రం తీరడం లేదు. కనీసం సాధారణ కాన్పులు చేసే గదిని సైతం శుభ్రం చేయలేని దుస్థితి దాపురించింది. వాస్తవంగా గుండాల మండలంలో సుమారుగా 31వేల జనాభా కలిగి ఉన్నది. ఈ ప్రాంతంలోని పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందాలంటే 40 కిలోమీటర్లు దూరం దాటి వెళ్ళితే తప్ప అందని దుస్థితి నెలకొన్న గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సేవలు బరువై వసతులు కరువై పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలను విస్తరించే దిశగా ప్రభుత్వం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రస్తుతం ఉన్న స్థాయిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.హరిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయాం ..**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బందిని కొరతను పరిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకపోవడం జరిగిందని, స్థానిక వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక కేంద్రంలో సాధారణ కాన్పులు ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అందుకు అనుభవం ఉన్న సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# వెయ్యి స్తంభాల గుడిపై కేంద్రం నిర్లక్ష్యం

## ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**

సామాన్య ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన కాకతీయుల శిల్పకళ నైపుణ్యానికి చిహ్నంగా ఉన్న వెయ్యి స్తంబాల గుడికి గొప్ప చారిత్రక సంపదగా గుర్తింపు ఉన్నది. అదరుదైన శిల్పకళా వైభవానికి కేంద్రంగా ఉన్న వెయ్యి స్థంబాలు గుడిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం వెయ్యి స్థంబాల దేవాలయాన్ని సందర్శించి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాదాల కోసం ఆలయాలను గురించి మాట్లాడే బిజెపి ప్రభుత్వానికి ఈ ప్రాచీన ఆలయం మాత్రం పట్టడం లేదు. వెయ్యి స్థంబాలు ఆలయాల పునర్నిర్మాణం విషయంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నది. రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర పర్యాటక మంత్రిగా ఉన్న వరంగల్లోని వెయ్యి స్థంబాల గుడి పునర్నిర్మాణం ముందుకు సాగడం లేదు. కేంద్ర ప్రభుత్వం చిన్నచూపుతో 17 ఏండ్లుగా వేయి స్తంబాల గుడి పునరుద్ధరణ పనులు ఒక ఇంచు ముందుకు పడటం లేదు. పునర్‌నిర్మాణం కోసం గుడిని విప్పి పెట్టి శిలలు, శిల్పాలు, ఎక్కడెక్కడో పడి ఉన్నాయి. వెయ్యి ఏండ్ల క్రితం నాటి ఈ గొప్ప నిర్మాణం ఇప్పుడు దయనీయంగా మారింది. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన వెయ్యి స్థంబాల గుడి కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్నది. ఈ నిర్మాణంతో పాటు సమీప ప్రాంతంలోను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పనులు చేసేందుకు అనుమతి ఉండదు. వెయ్యి స్థంబాల గుడి పునర్నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో ఆమోదం తెలిపింది. వెయ్యి స్థంబాల గుడికి మరమ్మత్తులు, ఆ ఆవరణంలోని విశాలమైన మండపాన్ని పూర్తిగా తొలగించి మళ్లి నిర్మించే పనులను కేంద్ర పురావస్తు శాఖ చేపట్టింది. వెయ్యి స్థంబాల ఆలయం మండపం పునరుద్ధరణ కోసం 2006లో రూ.3.50 కోట్లను మంజూరి చేసింది. 2009 లోపు ఈ పనులు పూర్తి చేయాల్సి ఉండగా 2010 ఫిబ్రవరి 3న పనులు మొదలయ్యాయి. చారిత్రక ఆలయాల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఎంపిక చేసిన స్తపతికి ఈ పనులు అప్పగించింది. 50 మందితో కూడిన తమిళనాడుకు చెందిన స్తపతి బృందం కళ్యాణ మండపంలోని రాతి నిర్మాణాలను ఒక్కొక్కటిగా తొలగించారు. అప్పటికే 132 పిల్లర్లను, 160 భీములు విరిగి పోయి ఉండటంతో వీటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చింది. దీనికి అనుగుణంగా కొత్తగా శిలలను, వాటిపై శిల్పాలను చెక్కారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కాకుండా పనులు బాగా ఆలస్యం కావడంతో అంచనా విలువ పెరిగింది. 2012లో పనుల విలువ రూ.7.50 కోట్లకు పెరిగింది. వెయ్యి స్థంబాల గుడి పునర్‌నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం విడుదల చేయకపోవడంతో స్తపతి బృందానికి బిల్లుల చెల్లింపు ఆలస్యమైంది. బిల్లులు రాకపోవడంతో స్తపతి పలు మార్లు కేంద్ర పురావస్తు శాఖను కోరారు. పరిస్థితి మారకపోవడంతో పనులు వదిలేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం 2018లో నిధులను విడుదల చేసింది. ఈ నిధులు గతంలో చేసిన పనులకు చెల్లించారు. మళ్లి నిధులు లేకుండా అయ్యాయి. వెయ్యి స్థంబాల గుడి పునర్‌నిర్మాణంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిగా చేసేందుకు మరో రూ.6 కోట్లు అవసరం అవుతాయని కేంద్ర పురావస్తు శాఖ రెండేళ్ల క్రితం అంచనావేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేయడంపై స్పందించడం లేదు. దీంతో చారిత్రిక వెయ్యి స్థంబాల గుడి మండపం పునర్‌నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. చారిత్రాత్మక వెయ్యి స్థంబాల దేవాలయాన్ని సందర్శిస్తే కళ్యాణ మంటపం పనుల్లో వేగం పెరుగుతుందనుకున్నాం డిసెంబర్ నెల వరకు కళ్యాణ మండపాన్ని పూర్తి చేసి వరంగల్ ప్రజలకు అంఖిత చేస్తామని ప్రగల్భాలు పలికారు. డిసెంబర్ నెల పోయి మూడు నెలలు అయింది. మంత్రి ఇంకెప్పుడు అందిస్తారని చేస్తారని ప్రశ్నించారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి

**కొడకండ్ల, మార్చి19 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కూలిన ఇండ్లు, నష్టపోయిన వరిపంటలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రితోపాటు మండల ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను భర్తరఫ్ చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీకి బాధ్యులైన మంత్రి కెటిఆర్‌ని తక్షణమే భర్తరఫ్ చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అద్యక్షతన హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలోని ఇందిరాసెంటర్‌లో పేపర్‌లీకేజీ దోషులను శిక్షించాలని దానికి బాధ్యుడైన మంత్రి కెటిఆర్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా, రాస్తారోకో కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారంలో మంత్రి కెటిఆర్ పిఏ తిరుపతి పాత్ర ఉందని ఇంటి దొంగలు బయటపడతారని, కెటిఆర్ హడావిడిగా బయటకు వచ్చి బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అనంతరం కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, రాష్ట్ర మాజీ పిసిసి సభ్యులు సాముల శివారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్, సీనియర్ నాయకులు బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, సుంకర శివరాం యాదవ్, ఎడవెల్లి వీరబాబు, మున్సిపల్ కౌన్సిలర్ ్స తేజావత్ రాజానాయక్, కోతి సంపత్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టెముక్కల రాములు, చక్కెర వీరారెడ్డి, మచ్చ వెంకటేశ్వర్లు, వెలిదండ వీరారెడ్డి, కారింగుల వెంకటేశ్వర్లు, సులువ చంద్రశేఖర్, కందుల వినయ్, పులి బాలకృష్ణ, కోడి ఉపేందర్‌యాదవ్, కంకణాల పుల్లయ్య, పోతనబోయిన రామ్మూర్తి, మోదాల సైదులు, నందిగామ శ్రీను, నూకతొట్టి ప్రమోద్, సంక్రాంతి కోటేశ్వరరావు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, పల్లపు వెంకటేశ్వర్లు, దొంతగాని జగన్, దాసరి శ్రీనివాసరెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ హరిబాబు

అడవిదేవులపల్లి మార్చి 19 ప్రభాతవార్త



జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలు లేకుండా విధులు నిర్వహించిన గత ఇంఛార్జ్ ఎస్ఐ సస్పె ండ్ కావడంతో ఇంఛార్జ్ పాలనలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఎట్టకేలకు పూర్తిస్థాయి ఎస్ఐని నియమించారు. అడవి దేవులపల్లి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శనివారం సాయంత్రం వై.హరిబాబు పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ నుండి బదిలీపై ఇక్కడకు వచ్చిన హరిబాబు నూతన బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్‌సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోశాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ అసాంఘిక కార్యకలాపాలు, జూదం, అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. మండల ప్రజలు పోలీస్‌వారికి సహకరించాలని కోరారు. అధికారిక సెల్: 9440795869 నుండి 8712670193కు మారిందని తెలియజేశారు.

# పేపర్ లీకేజీలపై కాంగ్రెస్ ఆందోళన

దామరచర్ల మార్చి 19 ప్రభాతవార్త

నిరుపేద నిరుద్యోగుల ఆశలను వమ్ము చేస్తూ వివిధ పరీక్ష పత్రాల లీకేజీ కుంభకోణాలు చేస్తున్న బిఆర్‌ఎస్ వైఖరిని నిరసిస్తూ ఆదివారం దామరచర్ల మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నాలోభాగంగా మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రూప్-1 మొదలుకొని దాదాపు ఏడు పరీక్షలకు చెందిన ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలోఅధికార పార్టీ నాయకులు, మంత్రుల ప్రమేయంతోటే లీకేజీ వ్యవహారం నడిచిందన్నారు. ఐటిరంగంలో అగ్రగామి అని చెప్పుకునే కెసిఆర్ ప్రభుత్వం ప్రధాన పరీక్షల పత్రాలు లీకేజీ కావడంతో వారి డొల్లతనం బయటపడిందన్నారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ సిఎం కెసిఆర్, ఐటిమంత్రి కెటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. భారీ ఎత్తున ట్రిఫిక్ నిలిచిపోవడంతో వాడపల్లి పోలీసులు చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో ఆకారపు గోపాల్,



కొమ్ము దాసు, పగిడి జీడయ్య, నాగునాయక్,తాళ్లపల్లి విజయ్, ఆలంపల్లి వసంతకుమార్, సదానందం, సద్దాం, ఆనంద్, శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ రోజుకు నిరుపేదల సంఘం దీక్ష

నేరేడుచర్లటౌన్ మార్చి 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం 21వ రోజుకు చేరుకుంది. మున్సిపాల్టీ పరిధిలోని 243, 244, 250, 253, 387, 497ల సర్వేనెం.లోని ప్రభుత్వ భూములను పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని స్థానిక ప్రధాన కూడలి వద్ద దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో వాసా పల్లయ ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, మాలాంబి, లక్ష్మయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ కొలనుపాక కొండలు తండ్రి కొలనుపాక రాముడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని, తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం పడాల ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్ యాదవ్, శత్రు నాయక్, తుర్కపల్లి వార్డు సభ్యులు కోట విజయ్, కోట జగదీష్, తలారి రాజు, వెలగల భాను, బాంద్రా శేఖర్, కోట పవన్, బోయిన కిరణ్, బోయిని కృష్ణ, కోట వంశీ, తలారి నర్సింహులు, తలారి నరేష్, ఏదులకంటి చింటూ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

### - అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవశర్మ


మేళ్ళచెరువు మార్చి 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వర కస్తూరి కళ్యాణ మంటపంలో ఆదివారం శోభాకృత్ నామ సంవత్సర నూతన పంచాంగమును తెలంగాణ రాష్ట్ర ఆలయ ఉద్యోగ అర్చక సంఘ, ధూపదీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌలతా బాద్ వాసుదేవశర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవశర ్మ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రతి నిమిషం దేవాలయాలలో దైవ కార్యక్రమాలలో వేద పండితులు, బ్రాహ్మ ణోత్తములు, పురోహితులు, అర్చకులందరం భారత దేశ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు పుష్కలంగా లభించాలని, గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు దిన దినాభివృద్ధి చెందాలని, దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ముక్కోటి దేవతలను ప్రార్థిస్తు ఒటామని అది తమ బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ ్మణ పరిషత్ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న నిధుల ద్వారా నిరుపేద అర్చకుల పిల్లలను, విద్యార్థులను గొప్పగా చదివి స్తున్నామని, అనేక మంది నిరుపేద పురో హితులకు, వేద పండితులకు బ్రాహ ్మణ పరిషత్‌ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తునా ్నమని అన్నారు. శోభాకృత్‌నామ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే గొప ్ప రాష్ట్ర ్టంగా అభివృద్ధి చెందాలని దైవాన్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమా లలో పోతులపాటి రామ లింగేశ్వరశర్మ, అన్నాబొట్ల ఫణి కుమార్‌శర్మ, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, రాయ ప్రోలు శ్రీరామయ్యశర్మ, సరస్వతి బొట్ల లక్ష్మి రమణమూర్తి, విష్ణువర్ధనశర్మ, ధనుంజయ శర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, నర సింహా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, పల్లాపోల్ లక్ష్మినర్సింహాచార్యులు, నారాయణ శర్మ, సుధాకరశర్మ, రొంపిచర్ల రఘురామచక్రవర్తి, పెద్ద సంఖ్యలో పురోహితులు, వేదపండితులు, బ్రాహ్మణోత్తములు, దేవాదాయశాఖ అర చ్ఛకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలోనే ప్రఖ్యాత క్షేత్రంగా సాయి మణికంఠ ఆలయం

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీపీ జెల్లా





*కట్టంగూర్,మార్చి 19 ప్రభాతవార్త*

ప్రఖ్యాత పుణ్యస్థలాలు, ఆలయాలకు నెలవుగా పేరొందిన నల్లగొండ జిల్లాలో స్థానిక సాయి మణికంఠ స్వామి ఆలయం ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా బాసిల్లుతుందని కట్టంగూర్ ఎంపిపి, సాయి మణికంఠ దేవాలయ చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ దేవాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన పాలకవర్గ సభ్యులతో ఆలయ ప్రతిష్టాపనకర్త, ప్రఖ్యాత అయ్యప్ప గురుస్వామి శ్రీవెంకటేశ్శర్మ వర్చువల్ పద్ధతిలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి జెల్లా మాట్లాడుతూ ఆలయాల ద్వారా ఆధ్యాత్మికత పెంపొందుతుందని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు భక్తి భావం వల్ల ప్రతి ఒక్కరిలో సత్ప్రవర్తన అలవడుతుందన్నారు. అందువల్ల సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందన్నారు. మండలకేంద్రంలో పుష్కరకాలం క్రితమే సాయి మణికంఠ ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. ఏటేటా ఈఆలయం ప్రఖ్యాత దేవాలయంగా ప్రాచుర్యం పొంది కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తులు సహకరించాలని కోరారు. ఆలయంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. నూతన కార్యవర్గం ఆలయ అభివృద్ధికి భక్తిశ్రద్ధలతో కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ గురుస్వాములు పూల గురుస్వామి, గాదగోని వెంకన్నగౌడ్, ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, జెల్లా అంజమ్మ, గద్దపాటి దానయ్య, మంగదుడ్ల శ్రీనివాస్‌లు పాల్గొనగా నూతన అధ్యక్షునిగా పోగుల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా పొట్టబత్తుల కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా రిటైర్డ్ తహశీల్దార్ కొండూరు ఆంజనేయులు, రిటైర్డ్ టీచర్ ఎరుకలి సత్తయ్య, గాదగోని వెంకన్న, పొట్టబత్తుల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ఇల్లందుల గోపీనాథ్, ఉపాధ్యక్షులుగా కొల్లు వీరేశం, ఎరుకల శీను కుమార్, మండల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మన్నెం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సోమేశ్వర్, బొడ్డుపల్లి రమేష్, గుజ్జేటి రాజశేఖర్, గండమల్ల ఆంతయ్య, మాతంగి రవి, ఊట్కూరి రాజశేఖర్, బొడ్డుపల్లి సైదులు, పోలిశెట్టి సత్యనారాయణ, కొంపెల్లి నరసింహ, మేడి విజయ్, అలుగుబెల్లి వంశీరెడ్డి, రెడ్డిపల్లి వెంకటమ్మ, మద్దెల పద్మ, శ్రీరామ సంధ్య, పొడిచేటి నాగేశ్వరి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



*కట్టంగూర్, మార్చి 19 ప్రభాతవార్త*

తెలంగాణలో జరుగుతున్న స్కాంలు, టీఎస్ పీఎస్సీలో పేపర్ లీకేజీ ఘటనలకు నిరసనగా టీపీసీసీ కమిటీ ఆదేశాలమేరకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్ చార్జి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనంచేశారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ స్కాంల ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కామల శేఖర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్, మాజీ సర్పంచి గౌర నర్సింహ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మల్లెబోయిన యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి సైదులు, ఏనుగు సైదులుమానస, కక్కిరేణి సైదులుగౌడ్, తాటిపాముల పాపయ్య, అనంతలు సురేష్, బొజ్జ శ్రీను, చెరుకు యాదగిరి, చింత గిరి, పులకరం శ్రీనివాస్, మేడి విజయ్‌కుమార్, గుండు నవీన్‌కుమార్, ఎర్రమాద లచ్చిరెడ్డి, చిలుముల సైదులు, తేలు నాగరాజు, దుప్పలపల్లి గణేష్, నర్సింగు సంతోష్, వెంకట్‌రెడ్డి, కారంపూడి సైదులు, ఎరుకల సత్తయ్య పాల్గొన్నారు.

## గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం



*డిండి,మార్చి 19 ప్రభాతవార్త*

గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యమని మండలంలోని టి.గౌరారం సర్పంచి, బ్లాక్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు దొంతినేని నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు.

## సిల్వర్ జూబ్లీ అత్మీయ సమ్మేళనం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:*



25 సంవత్సరాల తర్వాత అలనాటి స్నేహితులంతా ఒకే వేదికపై కలిసి అత్మీయ పలకరింపులతో చిన్ననాటి బాల్యాన్ని నేమరేసుకుంటూ.. చదువు చెపిప్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఇది హాలియాలోని అదర్శ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ అత్మీయ సమ్మేళనం వివరాల్లోకి వెళ్తే పాఠశాలలో విధ్యనభ్యసించిన విద్యార్థులు ఖన్కెట్‌పల్లి వద్ద గల వివేరా పంక్షన్ హాల్‌లో అదివారం ఈత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలిసిన తమ చిన్ననాటి స్నేహితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివర్ల వెంకటయ్య, శివర్ల గాయత్రి, బాలయ్య, నాతి శ్రీనివాస్, మహ్మద్ షరీఫ్, చాపల శ్రీనివాస్, కోటయ్య, రావుల సైదులు, విద్యార్థులు వెంకన్న, సతీష్, కృష్ణన, రమేష్, పురుషోత్తం, కొండల్, చెరబండ రాజు, సుజాత, పుష్పాలత, జయసుధ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### స్వరాజ్యం ప్రథమ వర్దంతి సభకు సీపీఎం నాయకులు

**అర్వపల్లి,బి** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, మాజీ శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్దంతి సభకు ఆదివారం రామన్నగూడెం గ్రామం నుండి సీపీఎం నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె

## కార్యకర్తలకు అండగా బీఅర్ఎస్ పార్టీ : ఎమ్మెల్యే



*హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:*

బీఅర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో హాలియా మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన షేక్ ముస్తాఫా రోడ్డు ప్రమాదంలో ప్రమాదశాత్తు మృతి చెందడం వల్ల పార్టీ సభ్యత్వం ఉండడంతో 2 లక్షల విలువల గల బీఅర్ఎస్ పార్టీ ఇన్సరెణ్స చెక్కును బాధితుని భార్య షేక్ ఫాతిమాకు ఎమ్మెల్యే నోము భగత్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ గౌరవ లసహాదారులు వెంపటి శంకరయ్య, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, బందిలి సైదులు, చాపల సైదులు, అన్వరుద్దీన్, ఉర్లగొండ వెంకటయ్య, సైదాచారి, పెద్దవూర మండల అధ్యక్షులు జటావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో న్యా విచారణ చేపట్టాలిః కాంగ్రెస్

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 19:*

టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేపట్టాలని అనుముల మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అదివారం మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్‌లో నిరసన, రాస్తారోకొ నిర్వహించి కేఈసఅర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 30 లక్షల మంది విద్యావంతులైన, నిరుద్యోగ యువతకు జీవితాలకు సంబంధించిన టీఎస్‌పీఎస్‌సీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని, ఈవ్యహారంలో చైర్మన్‌తో పాటు సభ్యులను వెంటనే తొలగించాలన్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసూకవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, మలిగిరెడ్డి భానుచందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కుక్కడాల అంజనేయులు, నామని సుధాకర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు, గోపిశెట్టి వెంకన్న, సత్యనారాయణరెడ్డి, ఎడ్ల సోమయ్య, మల్లీఖార్జున్‌రెడ్డి, అబ్బాస్, హనుమంతరావు, రామలింగయ్య, నరేస్, మదర్, విజయ్, మురళి, సింగారపు నగేష్, రంజిత్, సాజిద్, సాతిన్, వసంతకుమార్, యడవల్లి సంతోష్, సోహెల్, శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిరుమర్తికి కోలాట బృందం కృతజ్ఞతలు



*కట్టంగూర్, మార్చి 19 ప్రభాతవార్త*

మండలంలోని రామచంద్రాపురంనకు చెందిన మహిళా కోలాట బృందం సభ్యులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిశారు. ఈసందర్భంగా పలువురు కోలాట సభ్యులు మాట్లాడుతూ తాము గ్రామంలో కోలాట సామగ్రి కోసం ఎమ్మెల్యే చిరుమర్తిని అడగగానే రూ.20వేలను వెచ్చించి కోలాట సామగ్రిని అందజేశారని గుర్తు చేశారు. ఈసందర్భంగా కోలాటబృందం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు చిరుమర్తి ఆర్థిక సహాయం



*కట్టంగూర్, మార్చి 19 ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ యువజన కార్యకర్త పన్నాల పరమేష్ కుటుంబాన్ని ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. పరమేష్ ఆరోగ్య పరిస్థితిని కనుకొని విశ్రాంతి తీసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని సూచిస్తూ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వల్లపు రమేష్, అంతటి నగేష్ ఉన్నారు.

# అభ్యర్థుల ఎంపికపై నేతల్లో త్రిముఖ పోటీ



**బెంగళూరు, మార్చి 19:** కర్ణాటకలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ అనివార్యం అవుతోంది. కాంగ్రెస్, జనతాదళ్ఎస్, బిజెపిల మధ్యనే ప్రధానపోటీ ఉంటుందని తెలు స్తోంది. అదేవిధంగా ఇపుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో కూడా అదే విధమైన త్రిముఖ పోటీ నడుస్తోంది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ శాసనసభ చీఫ్ మాజీ సిఎం సిద్దరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌లమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వారివారి మద్దతుదారులకు టికెట్లు కేటాయించుకోవడంలో ముగ్గురి మధ్యఇపుడు త్రిముఖ పోటీ నడుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ 80స్థానాలకు ఆమోదం తెలి పింది. ఈనియోజకవర్గాల్లో కేవలం ఒకే ఒక్కపేరును సిఫారసు చేసారు. ప్రభుత్వ వ్యతిరేకత, వయోపరిమితి పెరిగి పోతుండటంతో ఏడుగురు సిట్టింగ్‌లు తప్పుకుంటున్నట్లు సమాచారం. 185 స్థానాలపై చర్చలుజరిగితే 135 మందిపేర్లు నిర్ణయించారు. ఈనెల 22వ తేదీ రాహుల్‌గాంధీ బెలగాం పర్యటనలోనే ఈజాబితాను ప్రకటించాల్సి ఉంది. మరో ఇద్దరు అభ్యర్థులు ప్రతి నియోజకవర్గానికి పోటీలో ఉన్నారు. ఈ మొత్తం జాబితా ఇపుడు 50 నుంచి 60స్థానాల్లో నెలకొంది. ప్రతి నియోజకవర్గంలో ఇద్దరేసి పేర్లను ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు డికెఎస్; ఖర్గే, లేదా సిద్దరామయ్య ఎవరో ఒకరు సిఫారసులుచేసారు. ప్రతి గెలిచే ఎమ్మెల్యే సిఎల్‌పి నేత ఎన్నికకు

## మాజీ సిఎం, కెపిసిసి, ఖర్గేల మధ్యే వార్

కీలకం కానున్నాడు. అందువల్లనే సిద్ధరామయ్య ఇపుడు అభ్యర్థుల ఎంపికపై ఎక్కువ ఫోకస్ పెడుతుంటే మరోపక్క కెపిసిసి చీఫ్, ఎఐసిసి చీఫ్‌లు ఎవరిమద్దతుదారులు వారు కాపాడుకుంటున్నారు. 224 మంది సభ్యులున్న కర్ణాటక అసెంబ్లీలో 170 స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేసినట్లు తెలిసింది. బెంగళూరు సరిహద్దుల్లోనే నాలుగురోజులపాటు కీలకసమావేశం నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ 50 నుంచి 60 మంది అభ్యర్థులపేర్లపై ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. వీరిపరంగా నిర్ణయాన్ని హైకమాండ్‌కే వదిలివేసింది. విజయావకాశాలు, వనరుల సమీకరణ, కులాల సమీకరణ, పార్టీకి విధేయత వంటివాటిని పరిగణనలోనికి తీసుకుని అభ్యర్థులను ఎంపికచేసారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకుమార్ పార్టీ గెలిచే అభ్యర్థులకే ఇవ్వాలని హైకమాండ్‌కు నివేదించారు. పార్టీలో అంతర్గతపోరులేదని ఆయన ఖండించారు. కేవలం అభ్యర్థులప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందన్నారు. 224మంది అభ్యర్థులను ప్రకటించే క్రమంలో ఏకాభిప్రాయంతోనే ప్రకటిస్తామన్నారు. ఇదిలా ఉంటే మాజీ సిఎం సిద్దరామయ్యను ఈసారి మైసూరునుంచి పోటీచేయాలని కోరినట్లు సమాచారం. కోలార్‌నుంచి కాకుండా మైసూరుకు వెళ్లాలని కోరారు. మైసూరుజిల్లాలోని వారుణ నియోజకవర్గం ఆయనకు సురక్షిత స్థానంగా చెపుతున్నారు. ఇప్పటికే సిద్దరామయ్య అనేకపర్యాయాలు అక్కడ పర్యటించారు. నియోజకవర్గంలోని ముఖ్యనేతలు వి మునియప్ప, రమేష్‌కుమార్‌లు కూడా సిద్దరామయ్యతో కలిసి నడుస్తున్నారు. సిద్దరామయ్య 2013లో గెలిచారు. ఆ తర్వాత తన కుమారుడి కోసం 2018లో ఆస్థానం వదిలి వేసారు.ఆతర్వాత చాముండేశ్వరి,బాదామి స్థానాలనుంచి పోటీ చేసారు.స్వల్పమెజార్టీతో బాదామినుంచి బయటపట్టారు. ఒబిసి ఓట్ల సమీకరణలో ఇపుడు కసరత్తులు ముమ్మరంచేసారు. మొత్తం ఓటర్లలో 50 శాతం ఒబిసిలే ఉన్నారు. అయితే పైకి హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటామని చెపుతున్నా వారుణ స్థానం నుంచే పోటీకి సిద్దరామయ్య కసరత్తులు ముమ్మరం చేసినట్లు సమాచారం.

# జి20 ప్యానెల్ సమావేశంలో బిజెపి ఎంపిలు, రాహుల్ మధ్య వాగ్యుద్ధం



**న్యూఢిల్లీ, మార్చి 19:** లండన్‌లో భారతప్రజాసామవ్యవ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు జి20 స్థాయీ సంఘం సమావేశంలో రాహుల్‌గాంధీ బిజెపి ఎంపిలనుంచి తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్యానెల్ సమావేశంలో ఇతర పార్టీల ఎంపిలతోపాటు వాయినాడు ఎంపిగా కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. సమావేశంలో ఒకపక్క విదేశాంగమంత్రి జి20 సమావేశం ఏర్పాట్ల వివరాలను వెల్లడిస్తున్న తరుణంలోనే బిజెపి ఎంపి జివిఎల్ నరసిం హారావు జోక్యం చేసుకుని విదేశాల్లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచేవిధంగా మాట్లాడిన రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్‌చేసారు. బిజెపి చెపుతున్నట్లుగా తానేమి దేశవ్యతిరేక వ్యాఖ్యలుచేయలేదని, జాతి వ్యతిరేకిని కాదని రాహుల్ సమావేశంలో వివరణ ఇచ్చారు. అంతేకాకుండా తాను ఏదేశాన్ని కూడా జోక్యంచేసుకోవాలనికూడా విజ్ఞప్తిచేయలేదని స్పష్టంచేసారు. రాహుల్ సమావేశం ప్రారంభంలో ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు. అయితే వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. దీనితో బిజెపి ఎంపిలు మధ్యలో జోక్యంచేసుకుని రాహుల్ వ్యాఖ్యలకు అడ్డుతగిలారు రాహుల్‌వ్యాఖ్యలకు బిజెపి ఎంపిలు స్పందిస్తూ ఇది సరైన వేదిక కాదని చెప్పడంతో రాహుల్, ఇతర ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదంచోటుచేసుకుంది. కమిటీఛైర్మన్ విదేశాంగమంత్రి జైశంకర్ జోక్యం చేసుకుని సమావేశం అంశాలకు సంబంధించి మాత్రమే మాట్లాడాలని కోరారు. అంతకు ముందు బిజెపి ఎంపిలు కూడా మాట్లాడుతూ అనేక మంది నాయకులు భారత్ జి20 అధ్యక్షస్థానం వహించడం వంటి కీలక అంశాలను పక్కదారి పట్టించాలనిచూస్తున్నారని విమర్శించారు. భారత ప్రజాస్వామ్యవ్యవస్థలో అత్యవసర పరిస్థితి అతిపెద్ద మచ్చవంటిదని ఎంపిలు పేర్కొన్నారు. దీనితో రాహుల్ మాట్లాడుతూ ఎంపిలు కీలక అంశాన్ని కాదని మాట్లాడుతున్నారని చెప్పిన తర్వాత విదేశాంగమంత్రి జోక్యం చేసుకుంటూ రాహుల్ ఏం చెప్పాలనుకున్నా పార్లమెంటులోనే చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, టిఎంసి ఎంపి శతృఘ్నసిన్హా, శివసేన నేత ప్రియాంక చతుర్వేది, బజెపి ఎంపిలు జివిఎల్ నరసిం హారావు, డిడి రాజ్‌దీప్ రాయ్, మహేశ్ జెత్మలాని, అనిల్ ఫిరోజియాతదితరులు హాజరయ్యారు. లండన్‌లో రాహుల్‌చేసిన వ్యాఖ్యలకు ఆయన వెంటనే బేషరతు క్షమాపణలు చెప్పాలని నలుగురు కేంద్ర మంత్రులు పార్లమెంటు బయట మాట్లాడుతూ డిమాండ్ చేసారు. భారత్‌లోప్రజాస్వామ్యం ముప్పుఎదుర్కొంటున్నదన్న వ్యాఖ్యలపై వారు ధ్వజమెత్తారు. లండన్‌లో మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణక్రమం ఇపుడు ప్రమాదంలో ఉందని దేశంలోని రాజ్యాంగ సంస్థలపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని రాహుల్ విమర్శించారు.

# ఇమ్రాన్, పిటిఐ నేతలు 12 మందిపై ఉగ్రవాద కేసులు నమోదు



**ఇస్లామాబాద్, మార్చి 19:** పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆయన మద్దతుదారులు 12 మందిపై విధ్వంసం, ఉద్రిక్తతలకు పాల్పడ్డారన్న అభియోగాలపై పాక్‌పోలీసులు ఉగ్రవాదనేరాలపై కేసులునమోదుచేసారు. విధ్వంసం, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి, జ్యుడిషియల్‌కాంప్లెక్స్ బయట అశాంతిని రేకెత్తించారని వారిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ముందురోజు ఇస్లామాబాద్ కోర్టుకాంప్లెక్సవద్ద పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకున్నాయి. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్ కోర్టుకు హాజర్యేందుకు ఇమ్రాన్ ఖాన్ తోషాఖానా కేసు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే పిటిఐ కార్యకర్తలు, పోలీసులమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. 25 మంది పోలీసులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దీనితో అదనపు జిల్లా జడ్జి జాఫర్ ఇక్బాల్ కోర్టు విచారణను ఈనెల 30వ తేదీకి వాయిదా వేసారు. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు వాంటెడ్ పిటిఐ నాయకులు, 17 మంది కీలకనేతలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. కార్యకర్తలు పోలీస్ చెక్‌పోస్టును ధ్వంసం చేసారని, జ్యుడిషియల్ కాంప్లెక్ ప్రధాన ద్వారాన్ని కూడా ధ్వంసంచేసారని పోలీసులు తెలిపారు. మొత్తం ఇప్పటివరకూ 18 మందిని అరెస్టుచేసారు. ఉద్రిక్తతలు, హింస, రాళ్లు రువ్వడం వంటి ఆరోపణలపై కేసులు నమోదుచేసారు. అంతేకాకుండా ఈసంఘటనలో రెండు పోలీస్ వాహనాలు, ఏడు మోటారుసైకిళ్లు కూడా ధ్వంసం అయ్యాయి. ఎస్‌హెచ్ఓ అధికార వాహనాన్ని కూడా ధ్వంసంచేసినట్లు తేలింది. 70ఏళ్ల ఇమ్రాన్‌ఖాన్ లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌కోర్టుకు భారీ కాన్వాయ్‌తో వచ్చారు. విచారణకు హాజరువుతున్న క్రమంలోనే సుమారు పదివేలమంది సాయుధ పంజాబ్‌పోలీసు సిబ్బంది ఖాన్ జమాన్‌పార్క్ నివాసంపై దాడిచేసారు. డజన్లకొద్దీ పార్టీ కార్యకర్తలను అరెస్టుచేసారు. బారికేడ్లను, షామియానాలను తొలగించి వందలాదిమంది మద్దతుదారులను అక్కడినుంచి పంపించివేసారు. తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేస్తారన్న సమాచారంతో వేలాదిగా పిటిఐ కార్యకర్తలు ఇమ్రాన్ జమాన్‌పార్క్ నివాసానికి చేరుకో వడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇంటిగేటును ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారని, తర్వాత ఇంటిని మొత్తం సోదా చేసినట్లు ఇమ్రాన్ ఆరోపించారు. ఇంట్లో తన సతీమణి ఒక్కరే ఉన్న తరుణంలో పంజాబ్‌పోలీసులు విధ్వంసం సృష్టిం చారన్నారు. లాహోర్‌లోని ఈ పోలీస్ ఆపరేషన్‌లో పదిమంది పిటిఐ కార్యకర్తలు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. పిటిఐ నాయకుడు ఫవద్‌చౌదరి మాట్లాడుతూ పోలీస్ అధికారులపై ఫిర్యాదులుచేసామని, కేసులునమోదుకు కృషిచేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి న్యాయవాదుల బృందాన్ని కూడా పిలిపించారు. ఇమ్రాన్‌ఖాన్ నివాసంలోకి వెళ్లకూడదన్న హైకోర్టు ఆదేశాలను సైతం పోలీసులు ధిక్కరించారని, కొన్ని వస్తువులను చోరీ చేసారని, జ్యూస్ బాక్సులను తీసుకుపోయారని, అమాయకులను హింసించారని ఫవద్ చౌదరి ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం క్షమించరాని నేరమని, హైకోర్టు తన ఉత్తర్వులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, అక్రమదాడుల పోలీస్ అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.

# న్యాయవ్యవస్థ స్వతంత్రత పరిరక్షణకే కొలీజియం: న్యాయమంత్రి రిజిజు వ్యాఖ్యలపై చీఫ్ జస్టిస్ కౌంటర్

**న్యూఢిల్లీ, మార్చి 19:** శాసన కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలకు దిశానిర్దేశం చేసేది రాజ్యాంగమేనని ఆమూడింటి బాధ్యతలకు సంబంధించి లక్ష్మణరేఖ ఉంటుందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్‌రిజిజు చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. పాలనాపరమైన నియామకాల్లో జడ్జిలు జోక్యం ఉంటే న్యాయ విధులు ఎవరు నిర్వహిస్తారన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించి వ్యాఖ్యలు చేసారు. దేశ వ్యతిరేక ముఠాలో భాగస్వాములైన కొందరు సామాజికవేత్తలు కొద్దిమంది మాజీ జడ్జిలు కోర్టులు విపక్ష పాత్రపోషించాలని కోరుతున్నాయన్న కిరెన్‌రిజిజు వ్యాఖ్యలపై సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఘాటుగా స్పందించారు. న్యాయమూర్తుల నియామకం కోసం ఏర్పాటుచేసుకున్న కొల్లిజియం ఉత్తమమైన వ్యవస్థ అని సమర్థించారు. న్యాయశాఖమంత్రితో తాను వాదనలు చేయాలనుకోవడంలేదని, ఆయన అభిప్రాయం ఆయనది నా అభిప్రాయం నాది అని అన్నారు. భిన్నాభిప్రాయాలుంటే తప్పు లేదని, న్యావ్యవస్థలోనే కాదు ప్రభుత్వంలోనూ అభిప్రాయ బేధాలు ఉన్నాయన్నారు. కొల్లిజియం ప్రధాన లక్ష్యం న్యాయ వ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడమేనని, బాహ్య ప్రభావాల నుంచి దానికి రక్షణ కవచం ఏర్పాటు చేసుకోడమేనని సిజెఐ అన్నారు. వ్యవస్థను ఉన్నది ఉన్నట్లుగా ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన న్యాయమూర్తిగా తన బాధ్యతన్నారు. జడ్జిల నియామకాలకు సరైన నిబంధనలు పాటిస్తున్నామన్నారు. తీర్పుల్లో ఇతరులజోక్యంపైమాట్లాడుతూ ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై ప్రభుత్వంనుంచి ఒత్తిడి ఉండగదని, న్యాయమూర్తిగా నా 23 ఏళ్లకెరీర్‌లో ఏకేసులోను పలానా తీర్పు ఇవ్వాలని ఎవ్వరూ తనకు చెప్పలేదన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై వస్తున్న ట్రోలింగ్స్‌పై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ అలాంటి వ్యంగ్యాస్త్రాలు తమను ప్రభావితం చేయలేవన్నారు. మాజీ సిజెఐ జస్టిస్ యుయు లలిత్ కొల్లిజియం వ్యవస్థ ఆదర్శప్రాయమైనదని పేర్కొంటే మరో మాజీ సిజెఐ జస్టిస్ ఎస్ఎబాబ్డే దానిని సమర్థిస్తూనే ప్రభుత్వ అభిప్రాయం కూడా కీలకమేనని వ్యాఖ్యానించారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 1070, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,95,420

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1070 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,95,420కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,58,703 మంది కోలుకోగా 5915 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,802కుచేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 81,39,501కిచేరగా,79,89,909 మందివరకు కోలుకున్నారు.1,48,428మందిప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,32,273కి చేరింది.అందులో 67,58,924 మంది కోలుకున్నారు.71,594మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య40,75,375కిచేరింది.అందులో40,34,481మందికోలుకోగా 40,317 మందిమరణించారు.తమిళనాడులోకరోనాబాధితులసంఖ్య 35,95,528కి చేరింది.అందులో35,57,149మందికోలుకోగా38,050మంది మరణించారు.

# 68.24కోట్లకు పెరిగిన కేసులు: 68.19 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మార్చి 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్త కొత్త ఉపవేరియంట్లు వెలుగులోకి వస్తుండటంతో ప్రజానీకం మరింత కలవరపడుతోంది. చిన్నదేశాల్లో అయితే ఈఆందోళన మరింత ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.19 లక్షలమందిచనిపోయారు. మరో 40,190 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.53 కోట్లమందికికరోనాసోకి 16.17 లక్షలమంది చనిపోయారు. మరో 7413 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.49 కోట్లకుపైగానమోదు కాగా 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,528మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,187 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.67లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,622 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,66,939 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా ఉన్న బాధితుల్లో ఇప్పటివరకూ 26,476 మంది చనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,27,009మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతూ సతమతం అవుతున్నారు.

# భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టి



**వాషింగ్టన్, మార్చి 19:** రెండేళ్లకుపైగా సుదీర్ఘ విరామం తర్వాత అమెరికా భారత్‌లో తన రాయబారిని నియమించింది. లాస్‌ఏంజెల్స్ మేయర్‌గా పనిచేసిన ఎరిక్ గార్సెట్టిని భారత రాయబారిగా నియమిస్తున్నట్లు వైట్‌హౌస్ అధికారులు ప్రకటించారు. సెనేట్‌లో కూడా 52:42 ఓట్లతేడాతో ఆమోదం లభించింది. దీనితో మరి కొన్ని రోజుల్లోనే ఆయన ఢిల్లీలోని రాయబార కార్యాలయానికి వస్తున్నట్లు స్పష్టం అయింది. 2021 జనవరిలో కెన్నెత్ జెస్టర్ పదవీకాలంముగిసిన తర్వాత ఇప్పటివరకూ భారత్‌లో అమెరికారాయబారిని నియమించలేదు. 1993లో 14 నెలలపాటు అమెరికా ఢిల్లీలో రాయబారిని నియమించలేదు. అప్పట్లో ఏడాదికంటే తక్కువకాలమే భారత రాయబారిగాపనిచేసిన థామస్ పికెరింగ్‌ను మాస్కోకు బదిలీచేసిన క్లింటన్‌ప్రభుత్వంమళ్లీ ఎవరినీ నామినేట్‌చేయలేదు. 1993 మార్చినుంచి 1994 ఆగస్టు మధ్య అమెరికా విదేశాంగ అధికారి ఒకరు అదనంగా భారత రాయబారి బాధ్యతలువర్తించారు. అమెరికా అంతర్గత రాజకీయాలవల్లనే సుదీర్ఘకాలం రాయబారిని నియమించకపోవడానికి కారణమని తెలుస్తోంది. వాస్తవానికి గార్సెట్టిని 2021 జులై తొమ్మిదినే అధ్యక్షుడు జోబైడెన్ నామినేట్ చేసారు. కానీ సెనేట్ ఆమోదం కోసం 20 నెలల సమయం పట్టింది. డెమొక్రాట్‌పార్టీకి చెందిన గార్సెట్టి బైడెన్‌కు అత్యంత విధేయుడు. బైడెన్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కీలకపాత్రపోషించారు. బైడెన్ కేబినెట్‌లో చోటు లభిస్తుందని అంచనాలు కూడా వచ్చాయి. గార్సెట్టి అమెరికానేవీలో అధికారిగా 12ఏళ్లపాటు పని చేసారు. 2013లోలాస్‌ఏంజెల్స్ మేయర్‌గా ఎన్నికయ్యారు.తొలియూదు జాతీయుడుగా ఎరిక్ రికార్డు సాధించారు. తొమ్మిదేళ్లపాటు ఆయన మేయర్‌గా పనిచేసారు.

# ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదం

## 17 మంది మృతి,30 మందికి గాయాలు



**ఢాకా, మార్చి 19:** ఢాకాసమీపంలో జరిగిన ఘోరమైన బస్సు ప్రమాదంలో కనీసం 17 మంది చనిపోగా మరో 30 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అత్యంత వేగంగా వెళుతున్న బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కనే దిగబడిపోయింది. మృతులసంఖ్య మరింతగాపెరిగేప్రమాదం ఉంది. తీవ్ర గాయాలపాలయిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ బస్సును ఎమాద్ పరిబాహన్ సంస్థ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మదారిపూర్‌పోలీస్ ఎస్‌పి ఎండి మసూద్ ఆలమ్ మాటాడుతూ గాయాలపాలయిన వారిని వివిధ ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా నడపడం, మెకా నికల్ వైఫల్యం కూడా తోడయిందని ఎస్‌పి తెలిపారు. ఫరీద్‌పూర్ డిప్యూటి అసిస్టెంట్ ఫైర్ డైరెక్టర్ షిప్లూ అహ్మద్‌మాట్లాడుతూ బస్సు టైర్లు పంక్చర్ కావడంతో అదుపుతప్పి గుంతలోకి పడిపోయిందని, వేగంగా పడిపోవడంతో మృతుల సంఖ్య భారీగా ఉందని అన్నారు. మృతులను, గాయాలపాలయినవారిని ఇప్పటికీ గుర్తించలేదని తెలిపారు.

షోనాడంగా బస్ కౌంటర్ ప్రతి నిధి ఎండి సాబుజ్‌ఖాన్ మాట్లాడుతూ ఎమాద్ పరిబా హన్ బస్సు ఢాకాకు 43 మంది ప్రయాణీకులతో బయలు దేరిందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో రోడ్డుప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. వాహనాలను సరైనరీతిలో నిర్వ హించలేకపోవడం, ఎప్పటికప్పుడు సర్వీసు చేయిం చకపోవడం రోడ్ల దుస్థితి కారణం తోడవుతుంటే డ్రైవర్లకు సరైన శిక్షణ లేకుండానే బస్సులను అప్పగిస్తుండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీస్, ఫైర్ అధికారులు పేర్కొంటున్నారు.

# బిజెపి షిండేవర్గంలో బయలుదేరిన చిచ్చు

## బిజెపి చీఫ్ వ్యాఖ్యలపై షిండే వర్గం ఫైర్



**ముంబయి, మార్చి 19:** మహారాష్ట్రలో శివసేనను చీల్చి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక్‌నాథ్‌షిండే వర్గానికి షాక్ తగిలింది. రాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బావన్‌కులే మాట్లాడుతూ బిజెపి, ఏక్‌నాథ్‌షిండే శివసేనలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకుగాను కేవలం 48 స్థానాలు కేటాయిస్తామని చెప్పడం అగ్నికి ఆజ్యంపోసింది. మొత్తం 288 స్థానాల్లో సేనకు 48 స్థానాలు కేటాయించడంపైనే షిండే వర్గం ఫైర్ అవుతోంది. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో బావన్‌కులే మాట్లాడుతూ సీట్ల పంపకం వివరాలు ఖరారుకాలేదని తన ప్రసంగాన్ని తప్పుగా అర్థంచేసుకున్నారని, మీడియాలో తప్పుగా వచ్చిందని సర్దుబాటుచేసుకున్నారు. శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మాట్లాడుతూ సేన కనీసం 130నుంచి 140స్థానాల్లో పోటీచేస్తుందని, సేన అభ్యర్థులకు గెలిచే స్థానాల్లోనే పోటీ ఉంటుందని అన్నారు బిజెపి తమకంటే పెద్దపార్టీ అని బిజెపని మరికొన్ని స్థానాలకు పోటీచేసే హక్కు ఉంటుందని, అయితే శివసేనపరంగా తాము కనీసం 125స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా భవాంకులే ఇప్పటినుంచే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని అన్నారు. ఇదేమీ షిండేవర్గం కాదని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేన అని గైక్వాడ్ చెప్పారు. బిజెపి శివసేన పొత్తులు బాలాసాహెబ్‌తోనే ప్రారంభం అయ్యాయని, మా పొత్తులు అన్నీ కూడా ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తోనే అని అన్నారు. ఇక పొత్తులపరంగా చూస్తే ఈ నాయకులే నిర్ణయిస్తారన్నారు. వీరుకాకుండా మరొకరు ఎవ్వరూ కూడా వీటిని ప్రకటించలేరని, అందువల్ల భవాంకులే వ్యాఖ్యలకు అర్థంలేదని అన్నారు.

# శరీరాకృతి కోసం మహిళల్లో పెరుగుతున్న అనవసర అపోహాలు

## శస్త్రచికిత్సల కోసం రూ. నాలుగు నుంచి 15 లక్షల వ్యయం

**ముంబయి, మార్చి 19:** మారుతున్న ఆధునిక పోకడలు, మరింత స్లిమ్‌గా కనిపించాలన్న ఆతృతలో ఆధునిక మహిళలు తమ స్థన పరిమాణాన్ని కూడా తగ్గించుకునేందుకు తహతహలాడుతున్నారు. భారీగా కనిపించే స్థన పరిమాణం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందువల్లనే వీటిలో పెరిగిన కొవ్వును తొలగించడంద్వారా వాటి సైజునను కూడా తగ్గించుకునేందుకు వైద్యులను ఎక్కువ సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీటివల్ల శారీరక సమస్యలు కూడా తమకు అధికం అవుతున్నాయని, మానసిక వ్యాకులత కూడా పెరుగుతున్నట్లు ఈ మహిళలు చెపుతున్నట్లు ఒసర్వేలో తేలింది. 2021 సంవత్సరంలో సుమారు 15 వేలమంది మహిళలు దేశంలో తమ స్థనాల్లోపెరుగుతున్న కొవ్వును తొలగించుకుని పరిమాణం కూడా తగ్గించుకునేందుకు శస్త్రచికిత్సలుచేయించుకున్నట్లు తేలింది. రానురాను ఈసంఖ్య 31,608కి చేరిందని ఈ మహిళల్లో ఎక్కువమంది బ్రెస్ట్ ఇంప్లాంట్స్ చేయించుకున్నవారేనని తెలుస్తోంది. అయితే ఈ స్థనాల పరిమాణం తగ్గించుకునే సర్జరీల తర్వాత దుష్ఫలితాలు కూడా ఎక్కువవుతున్నాయి. కండరాల నొప్పులు, మందగించడం, మెడనొప్పి, తలనొప్పి, భుజాలనొప్పి, దిగువ భాగంలోనొప్పులు, చర్మవ్యాధులు అనేకం ఎదురవుతున్నట్లు కూడా వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2020లో 4,26,363 మంది తమ పరిమామాణాలను తగ్గించుకునే శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు సమాచారం. స్థనాల తగ్గింపునకు 15,420 మంది శస్త్రచికిత్సలు చేయిం చుకుంటే 31,608 మంది తమ స్థనపరిమాణం పెంచు కునేందుకు చికిత్సలు తీసుకున్నట్లు తేలింది. అదే ప్రపంచ వ్యాప్తంగా అందిన వివరాలప్రకారం మొత్తం 16,24, 281 మంది స్థనాల పరిమాణాన్ని పెంచుకునేందుకు వైద్యులను సంప్రదించి చికిత్సలుపొందినట్లు తేలింది. ముంబయిలోని జుహువద్ద ఉన్న నానావతి ఆసుపత్రి వైద్యనిపుణులు డా.దేవ్‌యాని బార్వే మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో తాను ఎన్నో శస్త్రచికిత్సలుచేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్‌సర్జన్ డా. అనిల్ టిబ్రేవాలా మాట్లా డుతూ స్థనపరిమాణం తగ్గించుకునే శస్త్రచికిత్సలకే ఎక్కువ డిమాండ్ పెరుగుతున్నదని, అలాగే చిన్నసైజుపరిమాణంలో ఉన్న స్థనాలను పెంచుకునేందుకు కూడా శస్త్రచికిత్సలు కోరుతున్నవారి సంఖ్య గడచిన మూడేళ్లుగా పెరుగుతోందని చెప్పారు. వారి శరీరాకృతికి తగినట్లుగా స్థనపరిమాణం లేకపోవడంతో ఎక్కువమంది శస్త్రచికిత్సలను ఆశ్రయిస్తున్నట్లు డా.బార్వే తెలిపారు. కొందరు మహిళల్లో టైట్‌బ్రాలు ధరించడంవల్ల కూడా శస్త్రచికిత్సల అనంతరం మచ్చలు ఏర్పడి, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఫలితంగా అల్సర్లు కూడా వస్తున్నట్లు డా.బార్వేతెలిపారు. వీటివల్ల మొట్టమొదటగా వచ్చే శారీరకరుగ్మత భుజాల నొప్పులని డాక్టర్ టిబ్రేవాలా తెలిపారు. మారుతున్న కాలంలో ఇపుడు కొందరు హార్మోనల్ పిల్స్, క్రీములు, స్టెరాయిడ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో వేలాదిరూపాయలు ఖర్చుచేసి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నట్లు కూడా ఈ వైద్యనిపుణులు హెచ్చరించారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఈతరహా శస్త్రచికిత్సలకు నాలుగు లక్షలనుంచి 15లక్షలవరకూ ఖర్చవుతోంది. అయినా కూడా మహిళలు ఈ శస్త్రచికిత్సలవైపే ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారు.

# ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం

## 15 మంది మృతి, వందలమందికి గాయాలు

**క్విటో, మార్చి 19:** ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంపం ధాటికి 15మంది చనిపోగా, వందలమంది గాయపడ్డారు. ఈక్వెడార్‌లో 14 మంది, పెరూలో ఒకరు మృతి చెందారు. ఈక్వెడార్‌లో 126మంది గాయపడ్డారు. పలు భవనాలు నేలమట్టం కాగా, భారీ ఆస్తి నష్టం జరిగింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.8గా నమోదైందని అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప కేంద్రం గ్వాయాక్విల్ నగరానికి 50 మైళ్ల దూరంలోని పసిఫిక్ తీరంలో ఉన్నట్లు గుర్తించారు. ఈక్వెడార్‌లోని భూకంపం బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి వైద్యం అందిస్తున్నారు.



ఈక్వెడార్ అధ్యక్షుడు గ్విల్లెర్మో లాసో ఆదివారం భూకంపం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మచాలాలో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆన్‌లైన్ వాల్యుయేషన్ లేనట్టే!

**ఇప్పటివరకు ఖరారు కాని టెండర్లు**

**రేపటి నుంచి ప్రారంభం కానున్న సంస్కృతం మూల్యాంకనం**

**అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ నుంచి ప్రారంభించే అవకాశం**

**అందుకోసం కొత్తగా టెండర్లను పిలవాలి**

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది నుంచి ఇంటర్మీడియట్‌లో ప్రారంభిం చాలనుకున్న జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం వార్షిక పరీక్షలతో మొదలయ్యేలా లేదు. రేపటి నుంచే సంస్కృతం మూల్యాంకనం ప్రారంభించనున్న నేపథ్యంలో.. ఈ ఏడాది వార్షిక పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం లేనట్టుగానే భావించాలి. ఇప్పటి వరకు వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో వార్షిక పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభం కావడం లేదు. అయితే ఈ ఏడాది మే, జూన్‌లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం జరగాలంటే మరోసారి టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు పిలిచిన టెండర్లలో వార్షిక పరీక్షలకు సంబంధించిన 35 లక్షల జవాబు పత్రాలతో ప్రారంభించాల్సి ఉంటుందని టెండర్లలో కోడ్ చేశారు. ఇవే నిబంధనలతో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పిలవలేరు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం టెండర్లను పిలవాలంటే.. టెండర్లలో మే, జూన్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన 12 లక్షల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం అని చేర్చాల్సి ఉండాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడు పిలిచిన టెండర్లను రద్దు చేయాలి.. లేదంటే వాటిలో టెండర్ దారులతో ఫైనల్ చేసుకునే సమయంలో వార్షిక పరీక్షల జవాబు పత్రాలు అనేది ఉండకుండా.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నుంచి మొదలు పెట్టనున్నట్టు రాసుకోవల్సి ఉంటుంది. పాత టెండర్లలో కేవలం రెండు సంస్థలు మాత్రమే టెక్నికల్ బిడ్ వరకు వచ్చాయి. వాటిలో ఒకదానికి ఈ నెల 13న టెక్నికల్ బిడ్ ఫైనల్ చేసి.. ఆ తరువాత ఫైనాన్షియల్ బిడ్‌ను ఫైనల్ చేస్తామని ఇంటర్ కమిషనరేట్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇంటర్ బోర్డు అధికారులు మీడియా ప్రతినిధులకు చెప్పారు. కానీ ఆ తరువాత ఏమీ జరిగిందనేది బోర్డు అధికారులు ప్రకటించలేదు. టెండర్లు ఫైనల్ అయినట్టు కూడా అధికారులు ప్రకటించలేదు కాబట్టి.. ఈ ఏడాది వార్షిక పరీక్షల జవాబు పత్రాలు ఆన్‌లైన్ మూల్యాంకనం జరగదనేది స్పష్టమవుతుంది. రేపటి(మార్చి 21 మంగళవారం) నుంచి సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించనున్నట్టు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారి ఒకరు వార్త ప్రతినిధికి చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వార్షిక పరీక్షల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం లేనట్టుగానే భావించాల్సి వస్తుంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 12 లక్షల జవాబు పత్రాలతో ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించి.... తరువాత వచ్చే ఏడాది 2023-24 నుంచి వార్షిక పరీక్షల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఆన్‌లైన్ వాల్యుయేషన్ కోసం ఇంటర్ బోర్డు ఫిబ్రవరిలో టెండర్లను పిలవగా.. ఒకే ఒక్క టెండర్ వచ్చింది. దీంతో టెండర్ల ప్రక్రియను రద్దు చేసి మరోసారి టెండర్లను పిలిచారు. ఈసారి కేవలం రెండు సంస్థలే టెండర్లలో పాల్గొన్నాయి. ఆ రెండింటిలో ఏ సంస్థకు టెండర్ ఫైనల్ అయిందో ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు ప్రకటించలేదు.

## తెలుగు గొప్పతనం అందరికీ తెలిసేలా ఇతర భాషా సాహితీవేత్తలను ఆహ్వానించాలి

### కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** మన తెలుగు గొప్పతనం అందరికీ తెలిసేలా ఇతర భాషా సాహితీవేత్తలను కూడా ఆహ్వానించాలని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు సూచించారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకుని ఆదిలీలా ఫౌండేషన్, లావణ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ ప్రాంగణం(ఢిల్లీ)లో జాతీయ కవిసమ్మేళన కార్యక్రమం ప్రముఖ కవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా కె.శ్రీనివాసరావు హాజరై కవి సమ్మేళనంలో పాల్గొన్న వారందరిని ఘనంగా సత్క రించి అభినందించారు. డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ తొలుత భరతభూమి నాగేహం, భరతజాతి నాదేహం, మంచిని పరిపాలించే మానవతకు దాసోహం అనే దేశభక్తి గీతాన్ని వినిపించారు. విశిష్టకవిగా ప్రముఖ పాత్రికేయులు ఏ.కృష్ణారావు పాల్గొని కవితలను వినిపించారు. ప్రముఖ విమర్శకురాలు సుశీలమ్మ, డాక్టర్ సాధనాల వెంకటస్వామినాయుడు, ప్రొఫెసర్ ఉపేంద్రరావు, కె.ప్రభాకర్, శ్రీధర్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, నాగరాజుచారి, రమేశ్, మిరాజ్, డాక్టర్ ఏపూరి సోమన్న తదితరులు పాల్గొని తమ కవితాగానంతో సభను చైతన్యవంతం చేసారు. డాక్టర్ ఆదినారాయణ వందనసమర్పన చేస్తూ ఇకమీదట ప్రతి మూడు నెలలకోసారి సాహిత్య కార్యక్రమాలను చేపడుతామని పేర్కొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను సర్వే చేయించాలి

### రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### సిఎం కెసిఆర్‌కు కూనంనేని సాంబశివరావు లేఖ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంటల సర్వే నిర్వహించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తక్షణమే పంటనష్టం అంచనా వేయడానికి సర్వే బృందాలను రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు పంపించి పంటనష్టం వివరాలను తెలుసుకోవాలని కోరుతూ సాంబశివరావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఆదివారం లేఖ రాశారు. పిడుగుపాటుతో మరణించిన పశువుల కాపరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని లేఖలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఈదురుగాలులు, వడగండ్ల వానతో వరి, మొక్కజొన్న, మామిడి, మిరప, అరటి వంటి పంటలు నాశనం అయ్యాయని తెలిపారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతుకు పంట చేతికొచ్చే సమయంలో ఈదురు గాలుల వల్ల నష్టం జరిగడంతో కోలుకోలేని స్థితిలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆదివారం వరంగల్ జిల్లా ల్లా వరంగల్ మండలం దుంపకుంట శివారులోని సర్వేనంబర్ 284లో గత రైతు వేసుకున్న మొక్కజొన్న పంటను పరిశీలించినట్టు కూనంనేని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఏ పంటలు, ఎన్ని ఎకరాల్లో నష్టం వాటిల్లిందో ఎంతమంది చనిపోయారో, ఎన్ని మూగజీవాలు చనిపోయాయో తక్షణమే సర్వే చేయించాలని కోరారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సాంబశివరావు సీఎంకి రాసిన లేఖలో కోరారు. అలాగే పిడుగుపాటుతో మూగజీవాలు, పశువుల కాపర్లు మృత్యువాత పడ్డారని వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## 33 లక్షల మంది జీవితాలతో ఆడుకోవడం ట్రాన్స్‌పరెన్సీయా?

### సిస్టంలో సమాచారానికి భద్రత లేకుంటే ఐటి మంత్రిది బాధ్యత కాదా?

### సిరిసిల్లలో వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో నిరుద్యోగ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే..కెసిఆర్ బిడ్డలు మాత్రం రాజ్యమేలుతున్నారని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుటుంబాన్ని వైఎస్ షర్మిల పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్యోగం దొరకక నవీన్ చనిపోయాడని ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. నవీన్ కుటుంబం బిఆర్ఎస్ కుటుంబం అని అయినప్పటికి మానవత్వంతో పరామర్శకు వచ్చామ న్నారు. ఇక్కడ నిరుద్యోగమే ప్రధాన సమస్యని దేశంలో నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తోందని విమర్శించారు. యేడాది క్రితం ఆసెంబ్లీలో నిలబడి 88 వేల ఉద్యోగా లంటూ ప్రకటన చేసి యేడాది దాటిందంటూ ధ్వజమెత్తారు. యేడాదిలో కేవలం ఇచ్చింది 26 వేల ఉదోనయగాలు మాత్రమేనని ఇప్పటికి ఎనిమిది వేల ఉద్యోగాలకు మాత్రమే పరీక్షలు జరిగాయని షర్మిల పేర్కొన్నారు. యువత డిగ్రీలు, పిజీలు చదివి హామాలీ పని చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కంప్యూటర్ నుంచి పేపర్ లీక్ అయితే నాకేం సంబందం అని కెటిఆర్ అంటున్నారని, సిస్టంలో సమాచారానికి భద్రత లేకపోతే ఐటి శాఖ మంత్రిది బాధ్యత కాదా అంటూ ప్రశ్నించింది. టిఎస్‌పిఎస్సీకి ట్రాన్సపరెన్సీ ఉందని కెటిఆర్ చెప్పడం పచ్చి అబద్ధాలని అంగట్లో పేపర్లు అమ్మడం ట్రాన్సపరెన్సీ అంటారా అని మండిపడ్డారు. ఇంత జరిగినా టిఎస్‌పిఎస్సీ బోర్డును కెటిఆర్ వెనుకెసుకోసు న్నారని, తక్షణమే బోర్డును రద్దుచేసి పరీక్షలను త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అద్యక్షుడు చొక్కాల రాము తదితరులున్నారు.

## ఐడిబిఐ ప్రైవేటీకరణ తప్పదు

### దీపమ్ కార్యదర్శి తుహిన్ కాంత

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** కంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) ప్రైవేటీకరణ చేయడం తప్పదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. ఐడీబీఐ ప్రైవేటీకరణ వాయిదా పడిందని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందిస్తూ ఒక ప్రకటనలో ఐడీబీఐ ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో నడుస్తోందని వెల్లడించారు. ఐడీబీఐలో ప్రభుత్వానికి, జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)కి సంయుక్తంగా 94.71 శాతం వాటా ఉందన్నారు. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం గత ఏడాది అక్టోబరు నెలలో బిడ్ల కోసం టెండర్లను అహ్వానించినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు దీనిపై ఆసక్తి చూపడంతో వాటి నుండి బిడ్లను ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ బిడ్లను స్వీకరించిందని వివరించారు. వాటి ప్రాధమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసిందని తెలిపారు. ప్రస్తుతానికి కేంద్రం, రిజర్వ్ బ్యాంక్ బిడ్లను పరిశీలిస్తున్నాయన్నారు. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు కేంద్రం, రిజర్వ్ బ్యాంక్‌ల నుండి క్లియరెన్స్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. సెప్టెంబరు నెల కల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని, వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో వీటి కసరత్తు పూర్తవుతుందని తెలియచేవారు.

## శ్రీరామనామ స్తూపాన్ని దర్శించిన యుపి సిఎం ఆదిత్యనాథ్



ఎమ్మెల్యే మర్రి దంపతులను సన్మానించి మెమెంటో బహూకరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

### యోగి ఆదిత్యనాథ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** అయోధ్య క్షేత్రం శ్రీరామచంద్రుడి జన్మస్థలం అసర్ఫిభవన్ వద్ద నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు నిర్మించిన 28 కోట్ల లిఖిత నామ స్తూపాన్ని ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, విశ్వహిందూ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు రామమందిర నిర్మాణ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్తూపం వద్ద శ్రీరామచంద్రుడికి ప్రత్యేక పూజలు చేసిన సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 28 కోట్ల లిఖిత నామ స్తూపాన్ని నిర్మించడం చాలా సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రామభక్తుడని, వారి సంకల్పదీక్షలో భాగంగా కొన్ని రోజులుగా 28కోట్ల లిఖిత నామ స్తూపాన్ని నిర్మించి 28 కోట్ల శ్రీరామనామ జపం పుస్తకాలను ప్రతిష్టించి శ్రీరాముచంద్రుడి విగ్రహాలను 5 రోజులపాటు వేదపండితులచే హోమ కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులకు సీతమ్మ తల్లి, రామచంద్రుడి, హన్మంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను గజమాలతో సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులను యోగి ఆదిత్యనాథ్ సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో డీసీసీబీ జక్కా రఘునందన్‌రెడ్డి కుటుంబసభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విప్లవ సాంస్కృతిక యుద్ధానికి జీవం

### జననాట్యమండలి డప్పు రమేశ్ సంస్మరణ సభలో వక్తలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 19, ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విప్లవ సాంస్కృ తిక యుద్ధానికి జీవంపోసిన వారిలో జననాట్యమండలి సభ్యుడు డప్పు రమేశ్ ఒకరని అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నాలుగు దశాబ్దాల విప్లవ సాంస్కృతికసేనాని జననాట్యమండలి డప్పు రమేశ్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జ్యోతి అధ్యక్షత వహించారు. భారత విప్లవోద్యమ పురోగమనంలో జననాట్యమండలి పాత్ర అంశంపై వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ఫాసీజం-ప్రత్యామ్నాయ సాంస్కృతికోద్యమం అంశంపై విరసం నేత ప్రొఫెసర్ కాశీం, కుల నిర్మూలన-నూతన ప్రజాస్వామిక విప్లవం అంశంపై ఎన్.రవి, స్థూపాల కూల్చివేత చరిత్ర-రాజ్యం కుట్ర అంశంపై పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, అమరుల కుటుంబాలతో రమేశ్‌కు అనుబంధం అంశంపై ఎబిఎంఎస్ పద్మకుమారి ప్రసంగించారు. త్యాగానికి మరణం లేదని, ప్రజాయుద్ధంలో ఉండి అమరులైన స్వాప్నికుల కలను తమ పాటల రూపంలో మలచి తన జీవితకాలం అందరికీ అందస్తూ వచ్చారని, బాధలకు లొంగకుండా, మడం తిప్పని యోధుడిగా విప్లవాల బాటలో నిజాయితీగా తన జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి డప్పు రమేశ్ అని అన్నారు. సిద్ధాంతానికి, విప్లవకళలకు, వాటిని భుజానకెత్తుకుని ముందుకు తీసుకెళ్లిన రమేశ్ త్యాగానికి మరణం ఉండదని గుర్తు చేసుకునేందుకు ఈ సభ అని అన్నారు. ప్రధానంగా కళానైపుణ్యం విప్లవ లక్ష్యాలను ప్రజలకు చేరువచేయటంలో గణనీయమైన పాత్ర వహించారని అన్నారు. జననాట్యమండలి శక్తివంతమైన ప్రజాకళాబృందంగా మారటంలో రమేశ్ పాత్ర చాలా కీలకమైందన్నారు.

## 26న పిటిఓ ఎస్ఐ టెక్నికల్ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** పోలీసు రవాణా విభాగంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష ఈ నెల 26వ తేదీన జరగనుందని పోలీసు ని యామక మండలి తెలిపింది. ఈ మేరకు ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరక ఈ పరీక్ష వుంటుందని మండలి తెలిపింది. ఇందుకు సంబంధించి ఈ నెల 21వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 24వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు సంబంధిత అ భ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో పోలీసు రవాణా విభాగంలో డ్రైవర్ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత ప రీక్ష ఈ నెల 23, 24వ తేదీలలో జరగనున్నాయి. వాస్తవానికి ఈ పరీక్షలు ఈ నెల 16వ తేదీన జరగాల్సి వుండగా భారీ వర్షాల కారణంగా వాయిదా వేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ వ్యక్తుల చొరబాటు ఆందోళనకరం

**అనేకరకాల ప్రలోభాలకు గురి చేశారు: టిఎస్ యుటిఎఫ్**

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గాలకు రాజకీయ పార్టీల అండతో కార్పొరేట్ వ్యక్తులు ఎన్నిక కావడం ప్రభుత్వ విద్యారంగానికి ప్రమాధకరమని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఏపీలో అధికారంలో ఉన్న వైకాపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా జోక్యం చేసుకుని అధికార దుర్వినియోగంతోపాటు, వివిధ రకాల ప్రలోభాలకు గురిచేయటాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తీవ్రంగా ఖండించారు. సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం ఆదివారం జరగిందని.. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించినట్టు వారు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక అంశాలను ప్రతిఘంటిచాల్సిన అవసరాన్ని 6 నెలలపాటు నియోజకవర్గం వ్యాప్తంగా విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన కల్పించే ప్రయత్నం చేసనట్టు చెప్పారు. ఎన్నికలోలన ఎలాంటి అనైతిక విధానాలకు పాల్పడకుండా నిబద్ధతతో వ్యవహారించి గత ఎన్నికల కంటే 50 శాతం ఓట్లు అదనంగా సాధించినట్టు చావ రవి తెలిపారు. రాజకీయం, డబ్బు, కులం, మతం తదితర ఒత్తిళ్లను అధిగమించి 4569 మొదటి ప్రాధాన్యతా ఓట్లతో సహా మొత్తం 6069 ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపినట్టు వారు చెప్పారు.

**టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి**

రాష్ట్ర నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడు తున్న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. నిందితులను కఠినంగా శిక్షించాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు తమ జీవితాలను ఫణంగా పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న దశలో కొందరు సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి పరీక్షా పత్రాలను తస్కరించడం ఏమిటని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో పనిచేసి తమ సిబ్బందిపై నియంత్రణ కొరవడటం పట్ల వారు విస్మయం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

### విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలే నా ఎజెండా

### హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి





**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్నింటిపై తాను ప్రాతినిధ్యం వహించి పరిష్కరించే వరకు పోరాడుతానని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన ఏవీఎన్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్స్, బదలీలకు సంబంధించి న్యాయపరమైన సమస్యలను తొలగించి బదలీలు, ప్రమోషన్స్‌ను షెడ్యూల్ కొనసాగేలా చూడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నవాతు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలను చేసినట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన ఏవీఎన్‌రెడ్డిని ఘనంగా సన్మానించినట్టు తెలిపారు. ఉపాధ్యాయ సంక్షేమం విషయంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరిని విడనాడి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఆకాంక్షలు పట్టించుకోని యూనియన్ల పట్ల ఉపాధ్యాయులు విముఖత చూపారని చెప్పారు. సమస్యల పరిష్కారంలో సంఘం పక్షాన నిరంతరం వివిధ కార్యపద్ధతుల్లో తపస్ ప్రయత్నం చేస్తుందని హన్మంతరావు, సురేష్ తెలిపారు. వెంటనే పీఆర్సీ కమిటీని ప్రకటించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో, సీపీఎస్ అంశాలు ప్రాధాన్యతా అంశాలుగా భావించి తగు కార్యాచరణతో ముందుకు వెళ్లి ఉపాధ్యాయులకు తమ సంఘం బాసటగా ఉంటుందని స్పష్టం చేశారు.

## విద్యుత్ వినియోగంలో పొదుపు

### టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్ శ్రీరంగరావు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగంలో దుబారా అరికట్టడంతో పాటు, పొదుపు చర్యలు పాటించాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ఇఆర్సీ) సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇఆర్సీ ఛైర్మన్ శ్రీరంగరావు ఒక ప్రకటనలో వినియోగదారులు, డిస్కంలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఇటీవల కాలంలో విద్యుత్ పంపిణీ సంస్థలు అధిక ఖర్చుతో కరెంట్‌ను సేకరిస్తున్నాయని, ఇది వినియోగదారులందరికీ బిల్లులు పెరగడానికి దారితీసిందని తెలిపింది. గృహ బడ్జెట్‌పై పెరుగుతున్న విద్యుత్ చార్జీల ఖర్చు గణనీయమైన ప్రభావాన్ని చూపిందని, ఈ భారం రాష్ట్రంలోని సామాన్యులకు ఆందోళన కలిగిస్తోందన్నారు. తెలంగాణలోని డిస్కంలు ఇతర రాష్ట్రాలు, థర్మల్ పవర్ ప్లాంట్లు, పునరుత్పాదక ఇంధన వనరుల నుండి యూనిట్‌కు 12 రూపాయలు చెల్లించడం ద్వారా అధిక వ్యయానికి విద్యుత్‌ను సేకరిస్తున్నాయని చెప్పారు. దీని ఫలితంగా విద్యుత్ వ్యయంలో పెరుగుదల చోటు చేసుకుందన్నారు. ఇది చివరకు వినియోగదారులకు అధిక విద్యుత్ బిల్లుల రూపంలో పడుతోందని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరగడంతో అదే సమయంలో పెరుగుతున్న ఇంధన ధరలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో విద్యుత్ ఉత్పత్తి ఖరీదు కావడం వంటి కారణాలతో వినియోగదారులపై గణనీయమైన భారాన్ని సృష్టించిందని వివరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్‌ను ఆదా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. వీటిపై ప్రభుత్వ కార్యాలయాలు, వినియోగదారులకు అవగాహన పెంచాలని సూచించారు. వినియోగదారులపై భారాన్ని తగ్గించేందుకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఉపయోగంలో లేనప్పుడు లైట్లు, ఉపకరణాలు, ఎయిర్ కండిషనింగ్ వాడకాన్ని తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## గంగా జమునా తెహాజీబ్‌కు తెలంగాణ ప్రతీక

### రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం

### అభివృద్ధి పథంలో మహబూబ్‌నగర్

### సబ్బండవర్గాల సమ్మేళనంలో మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** గంగా జమునా తెహాజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, మతసామరస్యం, లైకికవాదంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహెమూద్ అలీ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సబ్బండ వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఒకప్పుడు ఎంతో వెనకబడిన మహబూబ్‌నగర్‌ను నేడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుం దన్నారు. పట్టణంలో రోడ్లు,మౌలిక వసతులు అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.

రాష్ట్రానికి మంత్రి అయినా నిత్యం నియోజకవర్గంపైనే దృష్టి సారిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో మహబూబ్‌నగర్‌లో 15రోజులకు ఒకసారి నీళ్లు వచ్చేవని,అప్పన్నపల్లి వద్ద రైల్వే గేట్ పడితే అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్‌లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే పరిస్థితి దయనీయంగా ఉండేదని గుర్తుచేశారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్

కానీ స్వరాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మార్చామన్నారు. మహబూబ్‌నగర్‌కు నాలుగు లేన్ల రహదారి,బైపాస్ రోడ్డు, పట్టణంలో చౌరస్తాల అభివృద్ధి,రోడ్ల విస్తరణ, మినిట్యాంక్‌బండ్, శిల్పారామం, తీగలవంతెన లాంటి ఎన్నో అద్భుత పర్యాటక కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ వంటి సెక్యులర్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. దేశంలోని ప్రభుత్వం రంగ సంస్థలన్నీ విక్రయిస్తూ కేంద్రంలోని బీజేపీ యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తుందన్నారు. రూ.10వేల కోట్లతో దివిటిపల్లి ఐటీ పార్క్ వద్ద ఏర్పాటు చేస్తున్న లిథియం గిగా సెల్ పరిశ్రమతో ప్రత్యక్షంగానే 10వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహెమాన్, వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నానరు.

## పట్టణ, సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ గడువు పెంపు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పట్టణాల్లో దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించేందుకు ఇచ్చిన గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును జూన్ 2వ తేదీ వరకూ పొడిగించింది. వారికి హక్కులు కల్పించేందుకు మరోసారి దరఖాస్తులు స్వీకరించనుంది. అదేవిధంగా సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి కూడా మరోసారి క్రమబద్ధీకరణకు వెసులుబాటు కల్పించింది. పట్టణాల్లోని భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులకు 30 రోజులు, సింగరేణి భూములకు మూడు నెలల అవకాశం ఇచ్చింది.

## బాధిత రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

గుండాల, ప్రభాతవార్త :



పంటలు దెబ్బతిన్న బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్ అన్నారు. ఆదివారం ఆమె వడగాండ్ల వానతో పంటలు దెబ్బతిన్న మండలంలోని వంగాల, తుర్కలాశాలపురం, పెద్దబడిశాల, అంబాబు, తదితర గ్రామాలలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామాల వారీగా దెబ్బ తిన్న పంటల వివరాలను సేకరించడం జరుగుతుందని, పంటల నష్టం వివరాలను స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకుని బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామన్నాన్నారు. ఆమె వెంట జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య, పీఏసీఎస్ చైర్మన్ జంపాల కొమరయ్య, ఆల్ర్టా డైరెక్టర్ విమ్మడి దశరథ, మార్కెట్ డైరెక్టర్ ఒంగోరు మల్లయ్యతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతు కో.ఆర్డినేటర్ ఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

యాసంగి వరి పంట వేసిన రైతులకు వండగండ్ల వానతో వడ్లు రాలిపోయి తీవ్ర నష్టం జరిగిందని అట్టి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకనయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఈదురుగాలులుల, రాళ్ళ వర్షాఆనికి నష్టపోయిన మామిడితోట రైతులు, వరి వంట రైతులను పరిమర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ .. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతులకు పంట చేతికొచ్చే సమయంలో వండ గండ్ల వానతో రైతులకు అపార నష్టం జరిగిందని, పంట నష్టం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కమిటీ సభ్యులు గడుపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, రైతులు కొప్పుల సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే పరీక్షా పేపర్‌కు మంత్రి కేటీఆర్ కారణమని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తన సిబ్బందితో అడ్డుకోవడం జరిగింది. దీంతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ డౌం డౌం అని, పోలీసులు జులూం నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, మండల, పట్టణ



పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, ఎంపీటీసీ సామీ రాంరెడ్డి, నాయకులు పలుసం సతీష్, గారిసె రవి, కో ఆప్షన్ ఎస్‌కే.రసూల్, ఎడవెల్లి యాదయ్య, కుందారపు కోమరయ్య, రాములు, పాలకూర వెంకటేశం, కాసుల వెంకన్న, కొండూరు సాయి, బత్తిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో డప్పు చప్పులతో కార్యకర్తలు గుమికూడి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ హోరాహోరీ నిదానాలతో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభ్తువ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను వంచించి మోసపూరిత హామీలతో పదేళ్ల టిఆర్ఎస్ కేసీఆర్ పరిపాలన పబ్బం గడిపిందని అన్నారు. నిరుద్యోగులను మరోసారి టీఎస్పీఎస్సీ గ్రూప్1 పేపర్ లీకేజీతో నిరుద్యోగ జీవితాలను చిన్నాబిన్నాం చేసిందన్నారు. మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్న నిరుద్యోగ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారి ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత అని రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అందిన కాడికి దోచుకుంటూ ప్రశ్నించిన వారిని కేసుల పేరుతో వేధించడం అలవాటైపోయిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం సత్యనారాయణ, కడారి శ్రీశైలం, రోడ్డ మల్లేష్, బండి మధు, బోడ యాదగిరి, చిత్తలూరి సోమయ్య, పురుగుల మల్లేష్, మండల మహిళ అధ్యక్షురాలు పాటి సరితరెడ్డి, భీష్మారెడ్డి, సందీప్ రెడ్డి, బొట్టు శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-బీర్ల ఐలయ్య**

గుండాల ప్రభాతవార్త :

సంక్షేమ అభివృద్ధి పనుల్లో పార్టీల తారతమ్యైన లేకుండా ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఐలయ్య అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూనత వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయితేనే గ్రామాల అభివృద్ధి వైపు పయని స్తాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 177 గ్రామాల ఉండగా 137 గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రతి



గ్రామంలో వాటర్ క్యాన్లు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన బీర్ల ఫౌండేషన్ నుండి సహాయం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కొల్కొండ యాదగిరి, నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్, ఏలూరు రాంరెడ్డి, ఉట్ల బిక్షం, అనంతుల సోమన్న, యాదగిరి చారి, బత్తిని స్వామి, రాంమ్మూర్తి, కొండబోయిన నరసయ్య, పొన్నగాని అంజయ్య, పాలడుగు చిన్న ఐలయ్య, జక్కుల రాములు, మద్దెపురం పరశు రాములు, ఆకుల ఆంజనేయులు, గోపాల్ దాస్ రాములు, గోపాల్ దాస్ యాదగిరి, ఎలుక రమేష్‌రెడ్డి, నన్ను బాల స్వామి, మర్రి నరసింహ, యాదగిరి, సుదర్శన్ గౌడ్, ఉపేందర్, ఎర్రయ్య, వెంకటేష్, యాకన్న, సాంబయ్య, ప్రవీణ్, మహేష్, ప్రభాకర్, చిప్పలపల్లి సోమన్న, గోల్కొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతంగానికి అండగా ఉంటాం

గుండాల, ప్రభాతవార్త :



ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన వండగండ్ల వానతో పంటలు నష్టపోయిన మండలంలోని పెద్దబడిశాల, తుర్కలాశాపురం గ్రామాల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎకరం వరికి రూ.25వేలు, పండ్ల తోటలకు రూ.20వేలు చొప్పున పంట నష్టం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతాంగానికి భరోసా నిలబడడానికి ప్రభుత్వం విఫలం అయితే కాంగ్రెస్ పార్టీ సాధర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అన్నెం సంజీవరెడ్డి పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ టీ.యాదలక్ష్మి, నాయకులు, నిరసరపు యాదగిరిగడ్‌గౌడ్, ఏటూరు రాంబాబు, కేమిడి రవికుమార్, పొన్నగాని అంజయ్య, యాదగిరి చారి, కొన్నగాని నారాయణ, జక్కుల రాములు, ఆకుల ఆంజనేయులు, డాక్టర్ వెంకన్న, భర్తిని స్వామి, విజయ్, మద్దెపురం పయశరాములు చిప్పలపల్లి సోమయ్య. అచ్చు సత్తయ్య, అనంతుల సోమయ్య. రామూర్తి, గోలకొండ కృష్ణయ్య, పాలడుగు చిన్న అయ్యిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ నుండి 100 మంది బీఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన 100 మంది వివిధ పార్టీల నుండి ఆదివారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి గులాబీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాటాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్థానని, ఇప్పటికే కోట్ల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మా ణాలు చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాక అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు కేసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, బత్తుల అచ్చయ్య, మంతిపెల్లి రమేష్, దస్తగిరి, సుదగాని వెంకటశం, శ్రీరాములు, ఎనుగు కృష్ణయ్య, పులిపల్బుల మమేందర్, అంబటి రవి, గడ్డం బిక్షపతి, మనెమ్మ, బత్తుల సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వానతో అపార నష్టం

**నేల రాలిన మామిడి కాయలు**

**దెబ్బతిన్న వరి పంట**

**గోడ కూలి 20 గొర్రెలు మృతి**

**విరిగి పడ్డ చెట్లు**







*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం రాత్రి భీభత్సమైన గాలి ఉరుములతో వడగండ్ల వాన కురిసి రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. వరి, మామిడి తోటలు బాగా దెబ్బతిన్నాయి. పొట్టకు వచ్చిన వరి పంటకు రాళ్ల వర్షం రావడంతో వరి పక్కున పగిలి రాళ్ల వాన తాకిడికి గింజలు పగిలి తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడిన రైతులు పొలాల వద్దకు వెళ్లి రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. జలాల్‌పురం, తిరుమలగిరి గ్రామాలలో మామిడి తోటలలో కాయలు నేల రాలాయి. రైతులకు వడగండ్ల వాన భారీగా నష్టం చేసింది. అదే కాకుండా వలిగొండ, తొర్రూర్ ప్రధాన రహదారిపై పెద్ద చెట్లు కూలడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పెట్రోల్ బంక్ ప్రక్కన చెట్టు కారుపై పడి భారీగా నష్టం జరిగింది. నెల్లిబండ తండాలో గోడ కూలి 20 గొర్రెలు మృతి చెందాయి. సూర్యాపేట, జనగాం ప్రధాన రహదారిపై రోడ్డు సూచికలు చూపే హోర్డింగ్‌లు కూలడంతో వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కొన్ని గ్రామాలలో ఇండ్ల పై కప్పు లేచిపోయి నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ నిలిచిపోయి ఆదివారం మధ్యాహ్నం వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు రాఘవపురం గ్రామపంచాయితి పరిధిలోని జేత్య తండాలో బానోత్ కిష్టునాయక్, ధారావత్ మధు, ధారావత్ రాములు, రేఖ, నాగ, శ్రీను, భీములు, వస్రం రైతులు మామిడి, వరి పంటలు భారీగా నష్టం జరిగిందని నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలువురు మండల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# 24 గంటల్లో రెండుసార్లు భారీ వడగండ్ల వర్షం

**-నేలమట్టమైన వరిచేన్‌లు**

*ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :*





మండలంలో శనివారం రాత్రి ఆదివారం సాయంత్రం భారీ వడగండ్ల వర్షం కురిసింది. అర కిలో బరువుతో భారీ వడగండ్లు కురవడంతో ప్రజలు బెంబేలెత్తి పోయారు. వడగండ్లతో పాటు వర్షం కురిసింది. శనివారం సాయంత్రం అరగంట సేపు సర్వేపల్లి, రాయిపల్లి, తిమ్మాపురం, పల్లెర్ల, ఆత్మకూరు, రహీంఖాన్‌పేట, పుల్లాయగూడెం, కూరెళ్ళ, చుక్కాపురం గ్రామాలలో భారీ వడగండ్ల వర్షం నమోదైంది. కోత దశ, పుట్ట దశలో వరి చేలు పూర్తిగా ధ్వంసం అయిపోయింది. మామిడి తోటలు, కూరగాయల పంటలు, పూర్తిగా నేలమట్టమయ్యాయి. కొన్ని గ్రామాలలో కోళ్ళ ఫారాలు, పశువుల పాకాల పైకప్పు రేకులు ధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**-నష్టపరిహారం చెల్లించాలి .. సీపీఐ**

వడగండ్ల వర్షంతో పూర్తిగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు జిన్నెయికోడె నగేష్, సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, జక్క దయాకర్‌రెడ్డిలు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-నష్టాన్ని అంచనా వేస్తున్నాం .. వ్యవసాయ అధికారులు**



మండలంలోని గ్రామాలలో వడగండ్లతో నష్టపోయిన పంటలను అంచనా వేస్తున్నామని ఆలేరు వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ అధికారులు పర్యటించి రైతుల వారీగా వివరాలు సేకరించారు. పూర్తి నష్టాన్ని సిబ్బందితో సమగ్రంగా అంచనా వేస్తామని ఆయన తెలిపారు.

# కన్నీటిని మిగిల్చిన వడగండ్ల వర్షం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరు మండలం పలు గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన వండ గండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆదివారం వ్యవసాయ అధికారులు ఏడీఏ వెంకటేశ్వర్లు ఏవో స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి గోపినాథ్ మున్సిపాలిటీ పరిధిలోని రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటను పరిశీలించారు. మండలంలో సుమారుగా 450 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు వారు తెలిపారు. మరి కొంద మంది రైతులు నష్టపోయిన వారి వివరాలను వ్యవసాయ అధి కారులకు తెలియజేయాల్సిందిగా వారు తెలిపారు. మండలంలోని 25 ఎకరాలలో మామిడితోటలో పూత,కాయలు రాలి తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఆర్టి కల్చర్ ఆఫీసర్ నసీమా తెలిపారు. డా.గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జిను కల యాకయ్య, లక్ష్మయ్య, దాచారం గ్రామానికి చెందిన అన్నెం చిన్న పిచ్చిరెడ్డి మామిడితోటలో నష్టం వాటిలినట్లు గుర్తించామని ఆమె తెలిపారు.



# రజకుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నెలకి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ చారిత్రాత్మకం**

**రజకుల ఆర్థికాభివృద్ధికై 250 ఉచిత ఇస్త్రీపెట్టెల**

**పంపిణీకి శ్రీకారం చుట్టిన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల**

*నల్లగొండ అర్బన్, మార్చి 19, ప్రభాతవార్త :*



తెలంగాణ స్వరాష్ట్ర అనంతరం రజకుల సంక్షేమానికై సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలోని రజక భవన్‌లో చాకలి ఐలమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో పొదుపు చేసుకుంటున్న రజకులకి ప్రోత్సాహంగా 250 ఇస్త్రీ పెట్టెల పంపిణీకి తన సొంత నిధుల నుండి ఇవ్వడానికి శ్రీకారం చుట్టి కరెంట్ ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలోని రజకులకు ఇండ్ల నిర్మాణానికి మరో ఆధునిక దోభీఘాట్ రూ.2కోట్లతో నిర్మించడానికి రుణాల మంజూరు కోసం నాయొక్క పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. రజక సంఘాల సమితి రాష్ట్ర చీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్లగొండ నియోజకవర్గమైన నల్లగొండ జిల్లా కేంద్రంలో రజకుల ఆర్థికాభివృద్ధికై తన సొంత నిధులతో 250 ఇస్త్రీ పెట్టెలు పంపిణీకి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని అభినందించాల్సిన చారిత్రక విషయమని కొండూరు అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల జిల్లా అధ్యక్షులు చిలుకరాజు చెన్నయ్య, జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు, జిల్లా స్థాయి ప్రతినిధి బృందం గోలి శంకర్, చిలుకరాజు సతీష్, భీనమపల్లి శంకర్, గడ్డంరాములు, భీమనపల్లి నగేష్, చర్లపల్లి మల్లేష్, పగిళ్ల వెంకన్న, అరుణ, శైలజ తదితరులున్నారు.

# ప్రశ్నపత్రం లీకేజి సంబంధించిన వారిని సిట్టింగ్‌సిబిఐతో విచారణ జరిపించాలి

*నకిరేకల్, మార్చి 19, ప్రభాతవార్త :*




తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ప్రశ్న పత్రం లీకేజి సంబంధించిన వారిని సిట్టింగ్ లేదా సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేయడం జరిగింది. నిరుద్యోగుల బాసటగా ఉండేటందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గెలుపు మేరకు టిపిసిసి రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ దైవ స్వప్న, కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోల్ వెంకట్‌రెడ్డి, యంపిపి శేఖర్, కేతుపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఎండి యూసుఫ్, దేవిక, ధనమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్ద విజయ్, చనగాని రాజశేఖర్, వండపాక సతీష్, నర్సింగ్ మహేష్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, భాస్కర్, సైదులు, పశుపతి, హరి, జ్యోతిబాసు, శ్రవణ్, మధు, పంది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నోముల భగత్

*గుర్రంపోడ్, మార్చి 19, ప్రభాతవార్త :*

గుర్రంపోడ్ మండల పాల్వాయి గ్రామానికి చెందిన పోలే మారయ్య కుమారుడు పోలే శేఖర్ సరిత వివాహ మహోత్సవం కొండమల్లేపల్లిలోని సాయికృప ఫంక్షన్ హాల్‌లో జరగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, సర్పంచులు దుండిగల పద్మ, వెంకటేశ్వర్లు, బచ్చనబోయిన శ్రీను, మండల నాయకులు మంచికంటి ప్రసాదు, యువజన అధ్యక్షులు కుప్ప పృద్విరాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల కో ఆప్షన్ నెంబర్ సాహెబ్ అలీ, ఋషిపాక రమేష్, కొండ్రపల్లి, గిరి, పోచంపల్లి, గ్రామశాఖ అధ్యక్షులు పోలేని నరసింహా, గుర్రం సాయిబాబా, గిరి, ఆంజనేయులు, అందుగుల సైదులు, పోలే కలయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో వడగండ్ల వానకు 7355 ఎకరాల్లో పంట నష్టం

తుంగతుర్తి, మార్చి 19, (ప్రభాతవార్త):

మండలంలో గత రాత్రి కురిసిన వడగండ్ల వానకు రైతులు వేసిన వివిధ రకాల పంటలకు 7355 ఎకరాల్లో 1693 మంది రైతులకు పంటనష్టం వాటిల్లిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ తెలిపారు. ఆదివారం నాడు ఆయన శనివారం రాత్రి కురిసిన బారీ వడగండ్ల వానకు నష్టపోయిన రైతుల పంటలను స్వయంగా పరిశీలించారు. ఈ మేరకు మండలంలోని గొట్టిపర్తి రావులపల్లి, తుంగతుర్తి, మానాపురం వెంపటి గ్రామాల్లో వరి మామిడి మిరప, మొక్కజొన్న, తదితర పంటలకు నష్టం





జరిగిందన్నారు. దీంతో జిల్లా వ్యవసాయ అధికారితో పాటు మండల వ్యవసాయ అధికారులు సైతం నష్టపోయిన రైతుల యొక్క, పంటలను సందర్శించి నష్టపోయిన పంటల ప్రాథమిక అంచనా నివేదిక తయారు చేశారు. పంటలు నష్టపోయిన రైతులు యొక్క వివరాలను ప్రాథమిక నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు జగ్గు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి సృజనతో పాటు పంట నష్టపోయిన రైతులు గొట్టిపర్తి సర్పంచ్ చందా వెంకన్నలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం

తుంగతుర్తి, మార్చి 19, (ప్రభాతవార్త):

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండల కేంద్రంలో దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ పరీక్ష పేపర్ల లీకేజీపై నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కేటీఆర్ సొంత నియోజకవర్గంలో గ్రూప్ 1 పరీక్ష వ్రాసిన నవీన్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. టీఎస్ పీఎస్సీలో ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుని రేయింబవళ్లు చదివి పరీక్ష రాస్తే తీర ప్రశ్నపత్రం లీకేజీ కావడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టీఎస్ పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి దాని కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్దన్,



ఉపాధ్యక్షులు వెంకన్న, అన్నారం సర్పంచ్ అనోక్, అన్నారం గ్రామ అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, నాయకులు మహేందర్, గంగయ్య, ఉప్పుల రాంబాబు, ఉప్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

పెన్‌పహాడ్, మార్చి 19, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్రలో బాగంగా మండల పరిధిలోని దర్మాపురం, మేగ్య తండా, రత్యతండా, కెల్లా తండా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. తమ అధినేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4 వేల కకిలోమీటర్ల మేర చేపట్టిన పాదయాత్రలో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని దానికి అనుగుణంగానే ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొన్నారని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఇండ్లు లేని ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షలతో ఇంటి నిర్మాణాలు చెప్పాడతామని, 2 లక్షల వరకు రైతులకు రుణ మాఫీ చేస్తామని, భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 15 వేల రూపాయలను అందిస్తామని, పంట పండించిన రైతులకు కింటాకు రూ.2 వేలు మద్దతూ ధర ఇస్తామని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి ముందుంటామని తెలిపారు. భాగ్య తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో



మృతి చెందిన జగ్గు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, మాజీ కోఆప్షన్ సభ్యులు యాట ఉపేందర్, నాయకులు బెల్లంకొండ శ్రీరాములు, మండలి పిచ్చయ్య, కుందూరి వెంకట్‌రెడ్డి, మట్టయ్య, బొల్లికొండ మనోహార్, స్టాలిన్, విక్రమ్, రాజు, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి తిరుకళ్యాణం

నార్కట్‌పల్లి, మార్చి 19 (ప్రభాతవార్త)

మండలంలోని రాశి ఫ్యాక్టరీలో గల శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కారంపూడి లక్ష్మీనర్సింహాచార్యులు మరియు అర్చక బృందం అర్చకత్వంలో స్వామి వారి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించిన కళ్యాణోత్సవం ఆలయ చైర్మన్ కొండ లక్ష్మయ్య పద్మ, కొండ వెంకన్న కవిత,గంట శ్రవణ్ సౌజన్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమాలలోస్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,బొక్క భూపాల్ రెడ్డి, వసునూరి యాదగిరి రెడ్డి, వసునూరి దయాకర్ నర్సింహ్మా, తుమ్మలగూడెం ఎంపిటిసి ఉండ్ర భాగ్యమ్మ లింగారెడ్డి,



ఫ్యాక్టరీ కార్మికులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మరయు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

పెన్‌పహాడ్, మార్చి 19, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఆరాధ్య గ్లోబల్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40 మంది మహిళలకు గత రెండు నెలలుగా స్పీర్తి క్లబ్ సంస్థ సహారంతో కుట్టు మిషన్ శిక్షణ నిర్వహించగా ఆదివారం ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పొడవంగి సునీల్ కుమార్, స్పీర్తి క్లబ్ అధ్యక్షురాలు టీ ప్రమీల మాట్లాడుతూ మహిళలకు ఈ కుట్టుమిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా స్వాశక్తితో తమ జీవనోపాదిని మెరుగు పర్చుకోవడచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీర్తి క్లబ్ ఉపాధ్యక్షురాలు హైమావతి, సభ్యులు కోటేశ్వరరి, శ్రీదేవి, విజయలక్ష్మీ, పొడవంగి శోభారాణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి:

నూతనకల్, మార్చి 19, (ప్రభాతవార్త):



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాగార్జున నిట్స్, ఒలంపియాడ్ హై స్కూల్ కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ విద్యార్థులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని నాగార్జున హై స్కూల్లో నిర్వహించిన పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే తన జీవితంలో సాధించాల్సిన లక్షాల కోసం ఇష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు వేషిన నృత్యాలతో అందరినీ అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, రమేష్, సందీప్, సాయిరాం, వీరన్న, రాజేశ్వరి, శ్రీలత, రాజేశ్వరి, మాధవి, ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం

అర్వపల్లి, మార్చి 19, (ప్రభాతవార్త):



టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి ఉద్యమంలో భాగంగా ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి, అనంతరం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి గుడిపాటి నర్సయ్య మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్ విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసీర్‌గౌడ్, రమావత్ రమేష్, పెద్ద బ్రహ్మం, నల్లకుంట రవి, అక్కెనపల్లి నరేస్, జాజిరెడ్డిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల నరేస్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత లేని పరిపాలన చేస్తున్న కేసీఆర్:

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, మార్చి 19, ప్రభాతవార్త:

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకత లేని పరిపాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులను మభ్యపెట్టి ఏయ్యాకెయ్యాక నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహించిన తర్వాత కావాలని వారి నాయకుల ద్వారా ప్రశ్న ప్రతాన్ని లికేజీ చేసి నిర్వహించిన పరీక్షలను రద్దు చెయ్యడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఈ పాలనను ప్రతిపక్షాలు గాని, యువతగాని విశ్వసించే పరిస్థితి



లేదని ఆరోపించారు. ఈ లికేజీలో రెండవ నిందుతుడు రాజశేఖర్ బీజేపీ పార్టీ కార్యకర్తని కేటీఆర్ చెప్పడం సిగ్గు చేటని అన్నారు. పెళ్లాం పిల్లలను కూడా వదిలేచి లక్షలు ఖర్చు చేసి కోచింగ్లు తీసుకొని పరీక్షలు వ్రాసి మోసపోయిన నిరుద్యోగులను పరీక్షలు రద్దు చేసినందుకు గాని ఒక్కక్కరికి



లక్ష రూపాయల నష్ట పరిహారం అందించాలని మళ్లీ నోటిఫికేషన్ కోసం వేయడానికి ముందే 2 లక్షల ఖాళీ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయ్యాలని లికేజీని కారణమైన విద్యాకమిటీ చైర్మన్ జనార్దన్‌రెడ్డితో బాధ్యులందరిని విధుల నుండి తొలగించాలని బాధ్యులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే దీనికి బాధ్యత వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయ్యాలని కోరారు. కేంద్ర పథకాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అంతకు ముందు గ్రామంలో ప్రధాన మంత్రి మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్‌ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 1350 రకాల వ్యాధులకు దేశంలో ఎక్కడైనా 5 లక్షల లోపు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరడానికి ఈ నెల 31 వరకే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్మదరెడ్డి, మండల అద్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జి, పోకల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాస్, నాయకులు చామకూరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి

నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త

తులంగాణ సాయుధ పోరాట యోధురాలు స ్వర్గీయ మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు , వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్లు స్వరాజ్యం ప్రధమ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం , భూమి కోసం, భుక్తి కోసం మల్లు స్వరాజ్యం చేసిన పోరాట సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఆమె ఆశయ సాధనకు సిపిఎం పార్టీని గ్రామాలలో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పు శ్రవణ్,



ఎస్‌కె.నన్నేసాహెబ్, దండు రవి, అర్ధం శ్రీనివాస్, సైదులు, బోయపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీకొని యువకుడు మృతి

నాగారం 19 ప్రభాతవార్త



రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన నాగారం మండలం సూర్యాపేట, జనగాం ప్రధాన రహదారిపై హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అర్వపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పాల్వాయి విజయ్(18) తన సోదరుడైన మామిడాల గ్రామానికి చెందిన కుర్ర మహేష్‌లు ఎర్టిగా కారులో మామిడాల నుండి సీతారాంపురం వెళ్తుండగా సూర్యాపేట నుండి వరంగల్ వెళ్తున్న ఇన్నోవ కారు పెట్రోల్ బంక్ సమీపంలో ఎర్టిగా కారును వేగంగా ఢీకొట్టడంతో విజయ్ అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడు తండ్రి రామలింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

## లాటరీ పద్దతిలో లబ్దిదారుల ఎంపిక

కోదాడ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని బాలాజినగర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఆదివారం స్థానిక పెరిక హాస్టల్‌లో ఆర్డీవో కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో లాటరీ పద్దతిలో నిర్వహించారు. కాగా అర్హులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ప్రజలతో కిక్కిరిసిపోయింది. కాగా డ్రాలో ఇల్లు దక్కిన వారు సంతోషపడగా ఇళ్లు రాని నిరుపేదలు మాత్రం ఇన్ని ఏళ్లు గడిచినా ప్రభుత్వం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందని, కేటాయించిన ఇళ్లల్లో కూడా పారదర్శకంగా లేకుండా ఇళ్లు ఉన్న వారికి, అధికారం అన్ని రకాల అండదండలు ఉన్న వారికి వచ్చాయంటూ చర్చించుకుంటూ చేసేదేమీ లేక తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. కాగా భారీగా తరలివచ్చిన పట్టణవాసులను కంట్రోల్ చేసేందుకు పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొని విధులను నిర్వర్తించారు.

## ఆపద్బాంధవుడు జగదీషుడు

పెన్‌పహాడ్, మార్చి 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన అంగోత్ మోతి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి అపద్బాండవుడిగా మారి రూ.1,00,000 లను సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ ద్వారా మంజూరు చేయించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మోతీ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో సుఖాల్లో పాలుపంచుకునే నాయకుడు దొరకడం మన అదృష్టంమని ఎవరికి ఏ బాధ వచ్చినా ఏ కష్టం వచ్చిన నేను ఉన్న అనే దైర్యం ఇచ్చిన మంత్రి జగదీష్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి

నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త




సమాజానికి వివిధ రకాలుగా యువత పాల్గొనాలని 13 సంసవత్సరాల వయసులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి రికార్డు సృష్టించిన మాలావత్ పూర్ణ అన్నారు.శనివారం నేస్తం స్వఛ్చంధ సేవా సంస్థ కార్యాలయాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి.జిజలింగంగ గౌడ్ నూతన బ్రౌచర్‌ను ఆమెకు అందించి సంస్థ కార్యక్రమాలను వివరించారు.ఏడు ఖండాల్లోని 7 శిఖరాలను అధిరోహించి దేశానికే గర్వకారణంగా నిలిచిన తెలంగాణ ఆడబిడ్డ పూర్ణ తమ సంస్థను సందర్శించడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎల్లయ్య కుటుంబానికి పరామర్శ

నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి సర్పంచ్ ధర్మయ్య,ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డితో కలిసి పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.వారి వెంట చిరుమర్తి అశోక్, పల్లె నరేందర్ రెడ్డి, నల్లబోతు సత్తయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, మేడి వెంకన్న, సోమనబోయిన యాదయ్య, కొంపల్లి సైదులు, మంద లింగయ్య, చిరుమర్తి ఉపేందర్, బింగి శ్రీను, బొప్పని జాని తదితరులు ఉన్నారు.

## ఎంపిపి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని నైబాయి గ్రామంలో శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్థంభ , గణపతి నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటి సభ్యులు అర్చకులు ఆయనకు శాలువాలు మరియు మోమెంటోలతో ఘనంగా సన్మానించారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

చండూరు,19మార్చి,(ప్రభాతవార్త):

టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ చండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ ఘటనకు



పాల్పడిన ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై లోతుగా విచారణ చేపట్టి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నేర్లకంటి కవితకుమార్ , అనంత నర్సింహ, వడ్డేపల్లి బాస్కర్, గండూరి నర్సింహ, కర్నాటకు శ్రీను, రాపోలు వెంకటేశం,దేవా,ఆవుల అథోక్, చొప్పరి రాజు, శివ, బూషిపాక శంకర్ ,బొమ్మకంటి శేఖర్, ఇడికూడ నరేందర్, గంటెకంపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సిఎం కెసిఆర్ ఆపద్భాంధవుడు

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,19మార్చి,(ప్రభాతవార్త):



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్భాంధవుడు అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కానయంపు కార్యాలయంలో దేవరకొండ నియోజక వర్గంలోని 93మందికి మంజూరు అయిన రూ.35.50 లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చులకోసం బాధిత కుటుంబాలకు సిఎం కెసిఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సిఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేస్తుందని ,పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అల్లంపల్లి నరసింహ, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్,వైస్ ఎంపిపిలు చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ సిరసవాడ శ్రీను, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం శ్రీశైలంగౌడ్, వంకునావత్ బిక్కు నాయక్, గోసుల అనంతగిరి, గొర్ల శ్రీను, బొల్లు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వరక్షదే

చండూరు,19మార్చి,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ , కెజివిబి ,అయ్యప్ప గుడిప్రాంగణంలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వరక్షదే కార్యక్రమం ప్రజ్వల ఫౌండేషన్ వారు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళల అక్రమ రవాణా ,మహిళలు సమాజంలో మోసపోవడం, బాధింపబడటం,పేదరికం,ప్రేమ వంటి విషయాలలో మోసపోవడం తదితర విషయాలు ఎల్ఈడి స్క్రీన్‌పై సిడి ద్వారా వివరించారు. అదేవిధంగా ప్రత్యక్ష అనుభవాలను సైతం వివరించి ,అలాంటి మోసాలకు గురిఅయిన మహిళలను ప్రజ్వల ఫౌండేషన్ కాపాడి, వారికి రక్షణ, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏపి అండ్ టిఎస్ బలరామ కృష్ణ, కోఆర్డినేటర్ సురేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ చెన్నయ్య, స్టాఫ్ మేరి, రేష్మా, అంగన్వాడీ సూపర్వైజర్లు సుజాత ,శివేష, అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి, మణెమ్మ ,విజయనిర్మల ,అస్మా బేగం, సునీత , జగదీశ్వరి, కలమ్మ, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ మొదటి వార్షికోత్సవం

తిరుమలగిరి 19 (ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధి లోని తిరుమలహిల్స్ ముత్యాల మ్మ గుడి వద్ద భక్తులు మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపాల్టీ పరిధిలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అదే విధంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాలు మంచిగా పడి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రాజమల్లు, వెంకటొరెడ్డి, అమరేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, యాదవరెడ్డి, విఠల్‌రెడ్డి, సురేష్, నాగరాజు, నగేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్, కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

తిరుమలగిరి 19 (ప్రభాతవార్త



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల ప్రశ్న పత్రాల లీక్‌లకు నిరసనగా తిరుమ లగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలం గాణ చౌరస్తాలో కెసిఆర్, కెటిఆర్ దిష్టిబొమ్మలను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరేష్, ఎన్ఎస్‌యుఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాట్లాడుతూ టిఎస్ పిఎస్‌సిలో జరిగిన ప్రశ్న పత్రం లీక్ సంఘటనలో కెసిఆర్ కుటుంబానికి సంబంధం ఉన్నందున బాధ్యత వహిస్తూ కెటిఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. అలాగే టిఎస్ పిఎస్‌సి కమిటిని రద్దు చేసి ప్రశ్న పత్రాల లీక్‌ల భాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. పరీక్షలు రాసిన అభ్యర్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని చెప్పారు. యువత కెసిఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ది చెప్పాలన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని యువతకు కాంగ్రెస్ ద్వారా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు హాఫీజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర్, మల్లారెడ్డి, పేరాల వీరేష్, ప్రేమ్ ప్రసాద్, రామోజీ, నర్సింహ్మా, మల్లేష్, సుధాకర్, పేరాల నరేష్, ఉపేందర్, సంతోష్, రషీద్, యశ్వంత్, చింటు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించిన రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరి 19 (ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపాల్టీ పరిధిలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వానలకు నెల్లిబండ తండా, వెలిశాల, మామిడాల, జేత్య తండా, కెఆర్‌కె తండా గ్రామాలలో ఆదివారం నష్టపోయిన రైతుల పోలాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వడగండ్ల వాన వల్ల చేతికోచ్చే ముందు పంటలు నాశనమయ్యాయని రైతులెవరు అధైర్యపడొద్దని ప్రభుత్వం ఆదుకుంటు ందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా కన్వీనర్ శోభన్‌బాబు, దూపటి రవిందర్, నరోత్తంరెడ్డి, కరుణాకర్, యాకుబ్, స్టాలిన్ తదితరులు ఉన్నారు.

## గ్రామ్య స్వచ్ఛంధ సంస్థ సేవలు అభినందనీయం

### -ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,19మార్చి,(ప్రభాతవార్త):




గ్రామ్య స్వచ్ఛంధ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారంమైనంపల్లి గ్రామ పంచాయితి పరిధిలో గ్రామ్య స్వచ్ఛంధ సంస్థ 30 వ వార్షికోత్సవం,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలికలకు ఉన్నత విద్యను అందించేందుకు అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని ,మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.అందుకు ప్రతి మహిళ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అల్లంపల్లి నరసింహ, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్,వైస్ ఎంపిపిలు చింతపల్లి సుబాష్,ఆరేకంటి ముత్యాలమ్మ రాములు, సర్పంచులు అనురాధ, లక్ష్మి, ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్, గ్రామ్య స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ రుక్మిణి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేయవద్దు

### .డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

చండూరు,19మార్చి,(ప్రభాతవార్త):



వయస్సు లింగబేధం లేకుండా క్షయ వ్యాధి లక్షల మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందని క్షయ నివారణ జిల్లా అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. క్షయ నిర్మూలన వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచం లోకెల్ల భారత దేశంలో ఈ వ్యాధి బాధితులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు.క్షయ వ్యాదికి కారణం ఒక సూక్ష్మజీవి అని ఇది గాలి తుంపర్లద్వారా ఒకరినుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు. చికిత్స తీసుకోకుండా ఉన్న క్షయవ్యాధి గ్రస్తుల దగ్గ, తుమ్ముల ద్వారా వ్యాప్తి చెందుతుందని, మొదటగా ఊపిరితిత్తులకు సోకి ఆ తరువాత ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందని అన్నారు.రెండు వారాలకు మించి దగ్గ, రాత్రిపూట జ్వరం చెమటలు, బరువు తగ్గటం, ఆకలి మందగించడం క్షయ వ్యాధి లక్షణాలని, ఈ వ్యాధి చికిత్సకు కనీసం 6నెలలు మందులు వాడాలని తెలిపారు. రోగ నిర్ధారణ కేంద్రాలలో పరీక్షలు, చికిత్స పూర్తి ఉచితంగా ఉంటాయని ఆయన తెలిపారు.

## రైతులు ఎవరు అధైర్యపడొద్దు

తిరుమలగిరి 19 (ప్రభాతవార్త



ఈదురు గాలులు వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడవద్దని సూర్యాపేట ఆర్డిఓ రాజేంద్ర కుమార్ చెప్పారు. ఆదివారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఈదురు గాలుల వడగండ్ల వానతో ఇల్లు కూలి పై కప్పు లేచిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానతో వరి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం జిల్లాలో అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని పరిశీలించి నివేదిక పంపించడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులుగా కమిటీలను ఏర్పాటు చేసి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేస్తారని తెలిపారు. నష్టపోయిన రైతులందరికి నష్ట పరిహారం అందుతుందని రైతులెవరు అధైర్యపడొద్దని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ రమణరెడ్డి, బాధితులు తదితరులు ఉన్నారు.

# ఏపీలో వైకాపా పతనం ఆరంభం

**కోదాడ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

ఏపీ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో చదువుకున్న యువత ఇచ్చిన తీర్పు వైకాపా పతనానికి నాంది అని టిడిపి రాష్ట్ర మాజీ నాయకులు నంబూరి సూర్యం, ముత్తినేని సైదేశ్వర్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఏపీలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఏపీలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నంత హనుమంతరావు,



పిట్టల శోభన్‌బాబు, రేవంత్‌రెడ్డి, ఏటుకూరి సురేష్, పెదనాటి నర్సింహారావు, మైకు నాగులు, గద్దె మురళి, కొత్తా రాంబాబు, బాబా షర్ఫుద్దీన్, హబీబ్, సోమపంగు సహదేవ్, ఈదర రవిచంద్ర, జగదీష్, ఎర్ర నర్సయ్య, చల్లా బాబు, కొండలు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నాపత్రం లీకేజి దోషులను కఠినంగా శిక్షించాలి

**కోదాడ రూరల్, మార్చి 19 ప్రభాతవార్త**

నిరుద్యోగుల పాలిట శాపంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలను విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడీ విచారణ ఎదుర్కొంటున్న కవితను అరెస్టు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పార్టీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తుంటే పోలీసులు జోక్యం చేసుకుని దౌర్జన్యంగా తమపై దాడులు చేశారన్నారు. పట్టణ ఎస్ఐ రామాంజనేయులు కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. పోలీసులు బిఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే తగిన సమయంలో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, కందుల కోటేశ్వరరావు, పిడతల శ్రీను, కాంపాటి శ్రీను, గులాం ఎస్‌దాని, బాగ్దాద్, దాదావలి, పాలూరి సత్యనారాయణ, మాతంగి బసవయ్య, రజనీకాంత్, సైదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమించాలి

**కోదాడ రూరల్, మార్చి 19 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్‌గా పేరుపొందిన కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాలం ముగిసి ఆరు నెలలు అవుతున్నా నూతన కమిటీని ఎందుకు నియమించడం లేదని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను ప్రశ్నించారు. ఆదివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒక్కసారి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌ను ఎన్నుకోవాలని మార్కెట్ కమిటీ నియమ నిబంధనలు ఉన్నప్పటికీ కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. ఎస్సీలకు కేటాయిస్తామని ఇప్పటి వరకు కేటాయించకపోవడం పట్ల వివక్ష కాదా అని మండిపడ్డారు. లేకపోతే కోదాడ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యే అర్హత ఉన్న ఎస్సీ సామాజికవర్గ నాయకులు ఎవరూ కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. 2018లో హుటాహుటిన ఇతర పార్టీలకు చెందిన వారిని పార్టీలో చేర్చుకుని వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చిన మీరు ప్రస్తుతం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. తుంగతుర్తి, హుజూర్‌నగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో నూతన చైర్మన్‌లను



నియమించడానికి లేని కోదాడలో ఏమి ఉందో తెలపాలని డిమాండ్ చేశారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని త్వరగా నియామకం చేపట్టకపోతే వివిధ సంఘాల నాయకులను కలుపుకుని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, ఉపాధ్యక్షులు చింతల రమేష్, సాలె రామారావు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ మృతికి సంతాపం

**నడిగూడెం, మార్చి 19 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం గ్రామపంచాయితీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ ఎల్. లింగయ్య మృతి చెందడంతో పలువురు నాయకులు సంతాపం తెలిపారు. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ మృతుడు లింగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా విధులను నిర్వహిస్తున్న లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారన్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడ్డారన్నారు. మృతుని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా నడిగూడెం సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, వార్డు సభ్యులు రాజు, గంగరాజు, నాగరాజు, గుండు శ్రీనివాస్, వల్లెపు



శ్రీనివాస్, దుర్గారావు, ఎస్‌కె లతీఫ్ తదితరులు లింగయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పలువురు నాయకులు లింగయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపారు.

# 20న బిజెపి నిరసన దీక్ష

**కోదాడ రూరల్, మార్చి 19 ప్రభాతవార్త**

పరీక్షా పత్రాల లీకేజీ నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న స్థానిక బిజెపి కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు బిజెపి కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను పదవి నుండి తొలగించాలని, టిఎస్‌పిఎస్ పరీక్షలకు ప్రిపేర్ అయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, అసమర్థ ఐటి మంత్రి కెటిఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలనే డిమాండ్లతో నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జిలు, సహ ఇంచార్జిలు, విస్తారకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, టిఎస్‌పిఎస్‌సి బాధితులు, నిరుద్యోగులు, విద్యార్థులు నిరసన దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# సమస్యలపై రాజీలేని పోరాటాలు

**నడిగూడెం, మార్చి 19 ప్రభాతవార్త**



ప్రజా సమస్యలపై మల్లు స్వరాజ్యం రాజీలేని పోరాటాలు నిర్వహించారని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా ఎర్రజెండా చేతబూని వీరోచిత పోరాటాలు చేశారన్నారు. ఆమె చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. స్వరాజ్యం ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, మల్లెల వెంకన్న, అనంతుల కృష్ణయ్య, రెంటాల శ్రీను, భద్రయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

# బంగారు మైసమ్మ పండుగ వేడుకలు

**నడిగూడెం, మార్చి 19 ప్రభాతవార్త**

దైవచింతనకు, మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక అవసరమని కోదాడ



ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కరివిరాల గ్రామంలో ఆదివారం నిర్వహించిన బంగారు మైసమ్మ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బంగారు మైసమ్మ అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, ఎంపిటిసి రణబోతు రమాదేవి, సురేందర్‌రెడ్డి, పుల్లయ్య, గోపి, కమల్‌రెడ్డి, సైదులు, కోటయ్య, లింగయ్య, రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్లగొండ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 18 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం



కింద మంజూరు అయిన రూ. 6,38,500 విలువ చెక్‌లను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదివారం క్యాంపు కార్యాలయంలో లబ్దిదారు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందుకే యావత్ దేశ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం కావాలని ఆశిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

నల్లగొండ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సిపిఎం, ప్రజా ఉద యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను ధృడంగా నమ్మి 16 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తరువాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొనా న్నరన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. మల్లు స్వరాజ్యం కుమారుడు మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధంతో పాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడడంలో ముందున్నారన్నారు. ఆమె జీవితం నేటికీ మా కుటుంబంతో పాటు సమాజానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, మహ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పొట్టబత్తిని యాదగిరి, గుండాల నగేష్, భూతం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలి

నల్లగొండ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త




అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించడంలో పాలకులు విఫలం చెందారని ఆరోపించారు. సివిల్ సప్లయ్ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుసు _న్నారని విమర్శించారు. కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిర ంతరం ఎఐటియుసి అండగా నిలిచి పోరాడుతుందన్నారు. దేశంలో కార్మికుల సంక్షేమానికి ఏర్పడిన మొదటి సంఘం ఎఐటియుసి అన్నారు. గోదాముల వద్ద కార్మికులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని, రిటైర్ అయిన కార్మికులకు పిఎఫ్ డబ్బులు వెంటనే అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు నూనె రామస్వామి, దొనకొండ వెంకటేశ్వర్లు, ఎశబోయిన యాదయ్య, విశ్వనాధుల లెనిన్, బుచ్చయ్య, విష్ణు, సైదులు, అశోక్, రమేష్, సాయి, వేణు, నగేష్, రవి, ముత్తయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి

నాంపల్లి, మార్చి 19 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను ధృడంగా నమ్మి 16 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తరువాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొనా న్నరన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసిపాక ముత్తిలింగం, సభ్యులు పల్లేటి కృష్ణ, ఎండి జానీ, ఎండి ఆయూబ్, కె. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి

మునుగోడు, మార్చి 19 ప్రభాతవార్త



క్షేత్ర స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని అసెంబ్లీ పాలక్, మాజీ ఎంపిపి చాడ సురేష్‌రెడ్డి, అసెంబ్లీ ప్రభారి మరిపల్లి అంజయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అధ్యక్షతన బూత్ సశక్తి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రతి బూత్‌లో 32 మంది సంఖ్యతో బూత్ కమిటీలను, శక్తి కేంద్రల ఇంచార్జి, సహ ఇంచార్జిలను, సోషల్ మీడియా కన్వీనర్‌లను నియమించి క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక నాయకత్వాన్ని పెంచుకోవాలన్నారు. ఈ నెలాఖరు నాటికి బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, దర్శణం వేణుకుమార్, కోమటి వీరేశం, వేదాంతం గోపినాథ్, శివాజి, దోటి వెంకటేష్, భవనం మధుసూదన్‌రెడ్డి, పాలకూరి యాదయ్య, పూల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, నామిని జగన్నాథం, రిక్కల సుధాకర్‌రెడ్డి, పందుల భాస్కర్, నెల్లికంటి సురేష్, బొడిగే అశోక్‌గౌడ్, సుర్వి రాజ్‌గౌడ్, దిండు భాస్కర్, శ్రీనునాయక్, జిట్టగోని యాదయ్య, పందుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రం లీకేజి దోషులను కఠినంగా శిక్షించాలి

మునగాల, మార్చి 19 ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్ నిర్వహించే పలు అర్హత పరీక్షల ప్రశ్నాపత్రాలను లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం భాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. పోలీసులు బిఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే తగిన సమయంలో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు కాలే సామేల్, కాసర్ల వెంకట్, నర్రా నవీన్‌రెడ్డి, రమేష్, పల్లె పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## శస్త్ర పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

నల్లగొండ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్‌టిసి కాలనీలో గల శస్త్ర పాఠశాలలో శనివారం రాత్రి పాఠశాల వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్‌లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. జబర్దస్త్ కెవ్వు కార్తీక్ టీం కామెడీ స్కిట్లు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లింగయ్యగౌడ్, ప్రిన్సిపాల్ చిన్నయ్య చౌదరి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రం లీకేజి దోషులను కఠినంగా శిక్షించాలి

శాలిగౌరారం, మార్చి 19 ప్రభాతవార్త



నిరుద్యోగుల పాలిట శాపంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలను విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం భాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పార్టీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తుంటే పోలీసులు జోక్యం చేసుకుని దౌర్జన్యంగా తమపై దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. పోలీసులు బిఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే తగిన సమయంలో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారం, గురజాల ఎంపిటిసిలు నోముల జనార్ధన్, నక్క శంకరమ్మ మల్లేష్, నాయకులు భూపతతి అంజయ్య, తీరుపారి మల్లేష్, పెరుమాండ్ల నరేష్, బండమీది రమేష్, లొడంగి మహేష్, గుని వెంకటయ్య, కనకయ్య, బోడ విజయ్, కృష్ణమూర్తి, సురేష్, అన్నెబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్న పత్రాల లీకేజిపై బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సర్కార్ : టిడిపి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సిలో ప్రశ్నా పత్రాల లీకేజిపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ ఆరోపించారు. ఆదివారం ఆయన నారాయణపురంలో విలేకర్లతో మాట్లాడుతూ సం.రాల తరబడి ఉద్యోగాల కోసం సిద్దమౌతున్న నిరుద్యోగ యువత ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. పేపర్ లీక్ అయిందని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, నిరుద్యోగులు, ప్రజలు డిమాండ్ చేస్తుంటే నాకేమి సంబంధం లేదని మంత్రి కేటిఆర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. ఐటి మంత్రి కేటిఆర్ సంబంధికులకు సంబంధం ఉందన్నారు. తక్షణం టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్‌ను తొలగించి అనుమానితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్



ఏర్పుల సుదర్శన్, నెట్టు శ్రీకాంత్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ముత్యాల విజయ్‌కుమార్, వలిగొండ మాధవ్, గోవరాజు భిక్షం, వెంకన్న తదితరులున్నారు.

## గ్రంధాలయాలు లక్ష్యసాధనకు వేదికలు

*చిట్యాల రూరల్, మార్చి 19 ప్రభాతవార్త*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు చల్లాల పుండరీకాచారి, వరకాంతం ప్రతాపరెడ్డిలు గ్రామంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం, సమాచార కేంద్రం(గ్రిక్)లో పాఠకుల సౌకర్యార్థం పుస్తకాలు, అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయుట కోసం సమకూర్చిన రూ. 50 వేల నగదును పుండరీకాచారి సోదరుడు చల్లాల పురుషోత్తమచారి ఆదివారం గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భా ండాగారాలని, లక్ష్యసాధనకు వేదికలని, విజ్ఞానంతో మేధోసంపత్తి వికసించి, కొత్త ఆలోచనలకు అవకాశం కల్పిస్తుందన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తాము నిరంతరం సహకరిస్తామన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెంది మార్పు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నం నర్సింహా, సభ్యులు బత్తుల చంద్రశేఖర్, గరిషె అంజయ్య, బత్తుల కన్నయ్య, మండలోజు శ్రీనివాస్, మల్ల అంజయ్య, సత్యానందరెడ్డి, కంకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి



*బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న ఢిల్లీలో మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కి తరలి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. పోచంపల్లి రోడ్డులో కార్మికులతో కలిసి ఆయన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దివాల తీయించేందుకు విద్యుత్‌ను ప్రైవుటు వ్యక్తులకు ఇవ్వాలని చూస్తుందన్నారు. అదే జరిగితే వ్యవసాయం మీద వచ్చే రాబడి అంతా విద్యుత్ బిల్లులు కట్టడానికే సరిపోతాయన్నారు. స్వామినాథన్ కమిషన్‌ను అమలు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ వల్ల 90 వాతం మంది కార్మికులు ఎలాంటి చట్టాలు, సౌకర్యాలు పొందకుండా కట్టుబానిసలుగా మారనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, నాయకులు పాశం బాలయ్య, తిక్క నర్సింహ, మంచాల రమేష్, శబగోని సుదర్శన్, మంచాల సోమయ్య, భాస్కర్, యాదగిరి తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో వడగళ్ల వర్షంతో అపార నష్టం

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం వడగళ్ల వర్షం కురియడంతో రైతులు, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండలంలోని చౌటుప్పల్, మందోళ్లగూడెం, చిన్నకొండూరు తూర్పుగూడెం, సింగరాయిచెర్వు, పంతంగి, ఎస్.లింగోటం, గుండ్లబావి తదితర గ్రామాల్లో భారీ ఎత్తున వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన వరి పంటలు, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా సిపిఎం, రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి తదితరులు దెబ్బతిన్న పంటలను సందర్శించి పరిశీలించారు. వడగళ్లతో నష్టపోయిన రైతులకు పంటలను సర్వే చేసి ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



*చిట్యాల రూరల్, మార్చి 19 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకంలో ప్రతి ఒక్కరు చేరేందుకు ఈకేవైసీ నమోదె కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ సహకారంతో ఆ పార్టీ సీనియర్ నాయకులు పొట్లపల్లి సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఆయుష్మాన్ భారత్ కార్డుపై అవగాహన కల్పించి ఈకేవైసీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల వరకు ఏ ఆసుపత్రిలోనైనా ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 31 వరకు గ్రామంలో ఉచితంగా నమోదు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ధనుంజయ్య, నర్సింహా, సత్తిరెడ్డి, శ్రీను, తిరుమలేష్, నర్సింహా, నరేష్, లింగారెడ్డి, సందీప్, హరీష్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలోఊడూరు ప్రత్యేక పూజలు

*బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త*

భువనగిరి మున్సిపాలిటీలోని రాయగిరిలోని శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవాల్లో ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు మేకల బాలనర్సింహ, కార్యదర్శి రమేష్, కోశాధికారి మల్లెబోయిన బాలనర్సింహ, మహేష్, భారత్, సంజీవ, దశరథ, కమలాకర్, యాదగిరి, వెంకటేశం, అయిలయ్య తదితరులున్నారు. అదే విధంగా పగిడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో తనవంతుగా స్వామి వారికి విగ్రహం, ధ్వజస్తంబాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యరమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ తోటకూరి వెంకటేశం, సత్తయ్య , నవీన్, లింగస్వామి, నరేష్, నవీన్, నాగరాజు, శివ, రాములు, వెంకటేశం, మహేష్, ఉప్పలయ్య తదితరులున్నారు.

## జైనపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కార్యవర్గం

*బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దూదల మధుగౌడ్, ఉపాధ్యక్షులుగా పొట్ట కరుణాకర్, మంగ రవీందర్, నక్కిర్త సంతోష్, ప్రధాన కార్యదర్శిగా మొరిగాడి బాలక్రిష్ణ, కోశాధికారిగా మొరిగాడి భిక్షపతి, ప్రచార కమిటీ ఛైర్మన్‌గా తంతరపల్లి బాలరాజు, సభ్యులుగా గోపనపలిల రాజశేఖర్, జయశంకర్, మొరిగాడి కుమార్, పొట్ట సుధాకర్, సలహాదారులుగా మొరిగాడి బాలనర్సింహ, యూత్ అధ్యక్షునిగా నల్ల నవీన్, ఉపాధ్యక్షులుగా శ్రీపాద భరత్, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల సతీష్, కోశాధికారిగా గోపనపల్లి నవీన్‌లు ఎన్నికయ్యారు.

## గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి



*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*

జుగ్రామీణ కళలను పరిరక్షించుకోవాలని ఎస్ఐ అనిల్ అన్నారు. గ్రామీణ కళ పరిరక్షణ సేవా సమితి అష్టమ వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వెల్లంకిలోని కూరెళ్ల విఠలాచార్య ఇంటికి వెళ్లి ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధయ క్షులు పోలోజు శ్రీధర్‌బాబు, గౌరవ సలహాదారులు ఎరుకల మల్లేశంగౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, వీసం చంద్రారెడ్డి, దొడ్డి రాములు, చిట్టిప్రోలు వెంకటేశం, నల్ల పర్వతాలు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఆద్వర్యంలో నిరసన

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 ప్రభాతవార్త*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ప్రశ్న పత్రాల లీకేజి వల్ల అభ్యర్ధులు ఎంతో నష్టపోయిరని, వారందరికి న్యాయం చేయాలని కోరుతూ టి.పిసిసి పిలుపు మేరకు ఆదివారం నారాయణపురంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.అక్బర్ అలీ, మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, రాచకొండ రమేష్, గోపాల్, లక్ష్మణ్, నాగభూషన్, భిక్షం, వీరయ్య, గోపాల్, స్వామి, శివ, రాజు, వంశీ, స్వార్ణ, యోగి, సతీష్ తదితరులున్నారు.



## మానవత్వం మూర్తిభవించిన వీరవనిత మల్లుస్వరాజ్యం

మోత్కూరు, ప్రభాతవార్త :



భూమి కోసం భుక్తి కోసం బానిసత్వ దొరతనాన్ని ఎదిరించి 14 సంవత్సరాలు చిరుప్రాయంలోనే తెలంగాణ సంస్థానంలో దొరల, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కొనియాడారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో నిర్వహించారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ .. మల్లు స్వరాజ్యం చేసిన పోరాట పటిమను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీఐటీయూ జిల్లా నాయకులు కూరెళ్ళ రాములు, కూరెళ్ళ నర్సింహ, కందుకూరి నర్సింహ, గొడిగ మల్లేశం, రాచకొండ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సారీ ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించిన బిజేపీ రాష్ట్రనాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పాల నరేష్ గౌడ్ తమ్ముడు పాల వెంకటేష్ గౌడ్ కుమార్తెలా శారీ ఫంక్షన్‌కి బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్ ఆది వారం హాజరై, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్య క్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జక్కుల యాదవ్, కోట విజయ్, కొండం రఘురాములు, శత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి అపార నష్టం

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంటలు నష్టపోయి అపార నష్టం వాటిల్లింది. యం.తుర్కపల్లి, వెల్వర్తి, మొగిలిపాక, రెడ్లరేపాక, అప్పారెడ్డిపల్లిలో సూమారు 180 ఎకరాలలో వరిపంట, 60 ఎకరాలలో మామిడి తోటల్లో నష్టం వాటిల్లింది. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి సమర్పించి నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు, అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

మేళ్ళచెరువు మార్చి 19 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన కార్మిక సభలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల యజమానులు కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీవనోపాధి సరిపడా వేతనాలు ఇవ్వాలని, కా ర్మిక కుటుంబాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మిం చి ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలపట్ల సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్మిక సభలో కార్మి క సంఘాల నాయకులు లక్ష్మయ్య, వెంకటరెడ్డి, శంభిరెడ్డి, కోటేశ్వరరావు, నరేష్, సత్యనారాయణ, రాము, సైదా, ఇమామ్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# కేటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం కేటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ .. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన అధ్వానంగా మారిందని, కేసిఆర్, కేటిఆర్ పాలనలో ఉద్యోగ నియామకాలు, అపహాస్యంగా పరిణమించాయని వారు ఆరోపించారు. తాజాగా టీఎస్‌పీఎస్సీ టౌన్ ప్లానింగ్ పరీక్షా పత్రాల లీకేజీ, ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని, ఇంటర్ పరీక్ష పత్రాలు లీక్ సింగరేణి పత్రాల లీక్, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల్లో అవకతవకలు, జరుగుతున్నాయని, ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ వారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, వన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పట్టూరి అంజయ్య, బుంగపట్ల యాకయ్య, జికంల కనకయ్య, గుండా రాములు, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి బందారు ప్రశాంత్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, పురుగుల యాదయ్య, బుర్ర యాదయ్య, అవిశెట్టి సుధాకర్, ఉయ్యాల అంజయ్య, జంగా నాగయ్య, తొట్ల యాదగిరి, గొలుసుల సోమయ్య, కోల శ్రీనివాస్, బీసు రాహుల్, బందెల రవి, అన్నెపు నర్సింహ, కూరెల్ల నర్సింహ, గొలుసుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



శనివారం రాత్రి అడ్డగూడూరు మండలంలో ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వర్షం వలన జానకీపురం గ్రామంలో జరిగిన పంట నష్టం గుర్తించారు. కొన్ని చోట్ల గాలులకు చెట్లు విరిగి పడ్డాయి. చేతికొచ్చిన పంట అకాల వరషంతో ధ్వంసం అయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ కొప్పుల మోహన్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు అరుణకుమారి, ఏఈఓ శ్వేత, విఆర్ఏలు, రైతులు గొడిశాల సైదులు, అంబటి నర్సయ్య, ననుబోతు వెంకన్న తదితర రైతులు వరి పంట పొలాలను పరిశీలించారు. 450 ఎకరాల్లో వరి, 5 ఎకరాల్లో మామిడి, 5 ఎకరాల్లో మిరప పంటల నష్టం జరిగిందని నివేదికి ఉన్నతాధికారులకు పంపినట్లు ఏఈఓ శ్వేత తెలిపారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు

**...ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి**

కొండమల్లేపల్లి,19మార్చి,ప్రభాతవార్త:



గత 3రోజుల క్రితం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కొండమల్లేపల్లి మండలంలోని వివిధ పంటలు దెబ్బతిని రైతాంగం నష్టపోయారని ,ప్రభుత్వం ఆదుకోవాలని వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గులాబి తుఫాన్ ఈదురు గాలులతో కూడిన వర్షంతో మండలంలోని పలు గ్రామాలలో రైతులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి వేసిన వేలాది ఎకరాల వరి, మిర్చి, ఇతర పంటలు దెబ్బతిని అపార నష్టం వాటిల్లిందని అన్నారు. పంటల పెట్టుబడికి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. అధికారులు సమగ్ర సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరారు..

## అక్రమంగా తరలిస్తు పశువుల వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

కొండమల్లేపల్లి,19మార్చి,ప్రభాతవార్త:



మండల కేంద్రం నుండి పశువులను అక్రమంగా పశువులను తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. హైద్రాబాద్ రోడ్డులోని పశువుల సంతనుండి పశు వులను అక్రమంగా తరలి స్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం స్థానిక సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వీరబాబులు వాహన తనిఖీలు నిర్వహించి పశువులను తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో ఉన్న 11ఆవులు ,2ఎద్దులను మునుగోడులోని యుగపురుష్ గోశాలకు తరలించినట్లు వారు తెలిపారు. డిసిఎం డ్రైవర్ గణేష్, పశువుల యజమాని పోశయ్యపై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్టు వారు పేర్కొన్నారు.

## నేడు బిఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం

తుర్కపల్లి ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల కేంద్రంలో జెఎం ఫంక్షన్ హాల్‌లో మండల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యకుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, గ్రామ మండల శాఖ అధ్యక్షులు, అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**పార్టీలో చేరిన వారితో సీఎల్పి మాజీ నేత కుందూరు జానారెడ్డి**

త్రిపురారం, మార్చి 19, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక మండలంలోని చెన్నైపాలెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కొనకంచి లక్ష్మయ్యతో పాటు అదే పార్టీకి చెందిన శీలం వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు ఆదివారం మాజీ సర్పంచ్ మైలారుశెట్టి సైదయ్య, సర్పంచ్ నామరాజుల ఆధ్వర్యంలో సిఎల్పి మాజీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీకి కండువలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అండదండలని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానంటూ నియోజకవర్గంలో తన నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్ప ఈ తొమ్మిదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అభివృద్ధిని కాంక్షించి, పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో వలసల పరంపర కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ డిసి చైర్మన్ అంకతి కృష్ణయ్య, ఉప సర్పంచ్ కొనకంచి శ్రీనివాస్, వార్డు మెంబర్ కొనకంచి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు నూనె చిన్న వీరయ్య తదితరులున్నారు.

# రైతులకు నేస్తం....కూలీలకు వరం ఉపాధిహామి పథకం

**-పండ్ల తోటల పెంపకంలో జిల్లాలో మొదటి స్థానంలో పిఏపల్లి**

**-మండలంలో జోరుగా కొనసాగుతున్న ఉపాధిహామి పనులు**

<u>పెద్దఅడిశర్లపల్లి,మార్చి19,ప్రభాతవార్త:</u>





గ్రామీణా ప్రాంతాలలోని పేదలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు ఏంతో ప్రతిష్టాత్మకంగా చేదుతున్న పథకం ఉందంటే మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం,ఈ పథకం ద్వారా గ్రామీణా ప్రాంతంలో సుస్థిర ఆస్తుల కల్పన,వనరుల ఉత్పాదకత అభివృద్ధికి తగిన పనులను ఎంపిక చేసి కూలీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం ఉపాధిహామి పథకం లక్ష్యంతో మండలంలో ముందుగు పోతుంది,నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజర్గంలోనిచందంపే ట,చింత ఒపల్లి,నేరే డుగొమ్మ,కొం డమ ల్లేపల్లి,దే వరకొండ, డిండి,పెద్దఅడిశర్లపల్లి మండలాలో ఎక్కువగా గిరిజన కుటుంబాలు ఉపాధిపనులపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.ఈ పథకం దా వ్రా గ్రామాలలో భీడు భూములు లేకుండా అన్ని కూడా సస్యశ్యామలం కావడంతో పాటు సాగులోకి తీసుకరావడం జరిగింది.ఈ పథకంతో గ్రామాలో సుస్థిర ఆస్తుల కల్పనతో పాటు పేద రైతుల కుటుంబాల ఆర్థికస్థితిగతలో మార్పులు తీసుకరావడం జరిగింది.మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం 2006 సం,మొదలైన నాటి నుంచి మండలంలోని 31 గ్రామపంచాయతీలో వేల ఎకరాలలో చిన్నసన్నకారు రైతుల భీడుభూములలో భూ అభివృద్ధి ప్రాజెక్టు ద్వారా పనులు చేసి సాగు విస్తీర్ణంలోకి తీసుకరావడ ంతో పాటు అట్టి రైతులకు పండ్ల తోటలు పెంపకం ద్వారా బత్తాయి తోటలను కల్పించడం రైతులకు వరంలాగా రైతునేస్తంగా మారిందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.2020 సం,నుంచి 2023 వరకు మండలంలో 850 మంది రైతులు 2150 ఎకరాలలో బత్తాయి తోటల పెం పకాన్ని ఉపాధి హామి పథకం ద్వారా సాగు కొనసాగుతోందని అని తెలిపారు.కూలీలతో గుంతలు మొదలుకోని బత్తాయి కొనుగోలు చేసినయందు మరియు రైతులు వాటి సంరక్షణ చర్యలు చేసుకున్నందుకు మూడు సంవత్సరాల పాటు ప్రతి నెల ఎకరామునకు 1500 చోప్పున,రెండు ఎకరాలు మొక్కలు నాటిన అంతకుమించి రైతులకు ప్రతి నెల 3000 చోప్పున ఇలా మూడు సంవత్సరాలు రైతు కుటంబానికి డబ్బులు ఇవ్వడం జరుగుతంది,వీటితో పాటు వారికి ఆరు మాసాలకు ఒక్కసారి ఎరువులకు సంబంధించిన బిల్లులను కూడా చెల్లిస్తున్నారు,వారి సొంత పొలంలోనే పని చేసుకున్న డబ్బులు చెల్లిస్తున్నటువంటి పథకం మహాత్మగాంధి జాతీయ ఉపాధీహామి పథకం అన్నారు.

**-పేద రైతులకు ఉపాధిహామి పథకం వరం: ఘనపురం సాయిలు**



నేను పిఏపల్లి గ్రామాన్నికి చెందిన ఘనపురం సాయిలు సర్వే నెం, 412 ,400,398,లో ఉన్న 4 ఎకరాల భుమిలో గత ంలో ఉపాధిహామి పథకం ద్వారా చెట్లు,రాళ్ల తోలగింపులు చేయిం చడంతో పాటు వాటిలో రెండు ఎకరాల పొలంలో వరి మరో రెండు ఎకరాములలో 200 బత్తాయి మొక్కలను పెట్టుకోవడం జరిగింది,బత్తాయి మొక్కల గుంతల,చెట్లు కొనుగోలు డబ్బులతో పాటు నా పొలంలోని మొక్కలను సంరక్షణ చేసినందుకు ప్రతి నెల 3000 రూపాయులు తీసుకోవడం జరుగుతుంది,పేద రైతులకు ఉపాధిహామి పథకం ఒక వరంలాంటిదని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**-రైతులు భుములలో భూగర్భం జాలాల పనులు సద్వినియోగం చేసుకొండి:ఎపివో శ్రీనివాస్**



వేసవి కాలంలో కూడా తమ భూములలో నీటి తేమ ఉండడాన్నికి ఉపాధిహామిలో చేప డుతున్న భూగర్భ జాలలకు సంబ ందించిన పనులు అనగా పాంపా ండ్,కందకాలు, చెరువుల ,కుంటలు,చెక్ డ్యాంల పూడికతీత,బావులల్లో మట్టి తీయడం,పశువుల పాకలు ఎన్నో రకాలు పనులు రైతుల అందుబాటలో ఉన్నాయి,కావున రైతులు ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**-అందరి సహకారంతోనే సాద్యం:ఎంపీడివో మోహన్‌రెడ్డి**



కూలీలకు ఉపాధి పనిధినాలు కల్పించడంలో ముందు వరుసలో బత్తాయి తోటల పెం పకంలో జిల్లా మొదటి స్థానంలో ఉండడాన్నికి ఏపి వో, టి ఏల ు,పం చాయతీ కార్య దర్శు లు,ఫీల్డ్ అసిస్టెంట్ల ,ప్రజాప్రతి నిధుల సమ న్వయంతో పని చేయ డం తోనే ముందంజలో ఉ న్నాము అన్నారు.ఇదే స్పూర్తితో మండలాన్ని ము ందుకు తీస ́క వె ళ్లేయందుకు ప్రతి ఒక్కరం పని చేస్తాం అన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య బస్సు యాత్ర



<u>చిట్యాల రూరల్, మార్చి 19 ప్రభాతవార్త</u>

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తెలిపారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో శనివారం రాత్రి జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తక్కువ సమయంలో లక్షల కోట్లు సంపాదించిన ఆదానీపై ఈడీ, సీబీఐ సంస్థలతో ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంతో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నాయకులు కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య, నర్సింహచారి, అంజయ్య, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## పేపర్ లీకేజిలో దాగి ఉన్న కుట్రను బయటపెట్టాలి

<u>తిప్పర్తి, మార్చి 19, ప్రభాతవార్త :</u>

పేపర్ లీకేజిలో దాగి ఉన్న కుట్రను బయటపెట్టాలని నల్లగొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నోటిఫికేషన్లు వెలువడక నరకయాతనలు అనుభవించిన నిరుద్యోగులు పాలిట పేపర్ లీకేజి పెద్ద శాపమైంది. కేసిఆర్‌కు నిరుద్యోగుల పట్ల ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తున్నది. లక్షలాది మంది నిరుద్యోగులు రాష్ట్రంలో అల్లలాడుతుంటే మంత్రులు కానీ, అధికారులు కానీ స్పందించకపోవడం అమానుషం. నిమ్మకు నీరెత్తినట్లుగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఒక రైల్వే దుర్ఘటనలో మనస్తాపం చెందిన లాల్ బహదూర్ శాస్త్రి తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలో అనుమతుల విషయంలో న్యాయస్థానాలు తప్పుపట్టగానే కాంగ్రెస్ ముఖ్యమంత్రి నెదురుపల్లి జనార్థన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగారు. సంవత్సరాలుగా ఎదురు చూసి, పరీక్షలకు కొన్ని నెలల తరబడి కష్టపడి పరీక్షలు రాసిన విద్యార్థుల జీవితాలు రోడ్లపాలు అయినా కూడా ముఖ్యమంత్రి కేసిఆర్ కనీసం స్పందించకపోవడం సిగ్గుపడాల్సిన విషయం. అధికార పార్టీ నాయకులకు ప్రస్తుతము లీకేజీల కంటే లిక్కర్ వ్యవహారాలు ముఖ్యమైపోయినవి. పక్కా రాష్ట్రాల మద్యం పాలసీలను రూపొందించడానికి ఉపయోగించిన తెలివి, కాంపిటీషన్ ఎగ్జామ్స్ రూపొందించడంలో లేకపోవడాన్ని ఏమనుకోవాలి. లిక్కర్ కేసులపై గగ్గోలు పెట్టిన మంత్రులు, నాయకులు లీకేజి వ్యవహారంపై పెదవి విప్పకపోవడం నిరుద్యోగులపై వారికి ఉన్న శ్రద్ధ ఏ విధమైనదో అర్థమవుతుంది. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లీకేజీ వ్యాపారంలో దాగి ఉనన కుట్రను బయటపెట్టాలన్నారు.

# నిరుపేదల ఇండ్ల కల కలగానే మిగిలేనా.

**అసంఘిక కార్యక్రమాలను ఆడ్డాగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు**

**నాయకుల మధ్య విబేధాలతో ఆగిన ఇళ్ల నిర్మాణం**

**పంపిణికి నోచుకోని చింతపల్లి,అనాజిపురం డబుల్‌బెడ్రూం ఇళ్లు**

<u>చింతపల్లి,19మార్చి,ప్రభాతవార్త:</u>

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల ఇండ్ల కల నెరవేర్చడంకోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అధికార పార్టీ నాయకులు హడావుడి చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.కానీ ఏండ్లు గడుస్తున్నా చింతపల్లి మండలంలో రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాకపోవడం, కొన్ని చోట్ల ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయినా వాటిని పేదలకు పంపిణి చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.కాగా కొంతమంది తాళాలు పగులగొట్టి , తలుపులు విరగొట్టి అసాంఘిక కార్యకలాపాలకు



వినియోగిస్తున్నారు. ఐనా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలనుండి తీవ్ర విమర్శలు వె లు ్లవె త్తుతు న్నాయి.మండలంలోని చింతపల్లి, అనాజిపురం, ఘడియగౌరారం గ్రామా లకు 25 ఇండ్లు నిర్మాణాలు పూర్తికాగా, ఘడియ గౌరారం గ్రామంలో మాత్రమే ఇండ్లు పంపిణి చేశారు. నెల్వలపల్లి గ్రామంలో 20ఇండ్ల పనులు ఇద్దరి నేతల మధ్య ఏర్పడిన వివాదంతో ఇండ్ల నిర్మాణం సగంలోనే ఆపారు. దీంతో ఏ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో తీదేడు, నసర్లపల్లి వింజమూరు గ్రామాలలో పనులు ప్రారంభించలేదు. ఏండ్లు గడుస్తున్నా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ నెల్వలపల్లి గ్రామ పంచాయితీలో డబుల్ బెడ్‌రూం 20ఇళ్ల నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో నిరుపేదల ఇళ్ల కల కలగానే మిగిలింది, ఇద్దరు నాయకుల మధ్య వచ్చిన విభేదాల కారణంగానే ఇళ్ల నిర్మాణాలు ఆగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఐటిశాఖ మంత్రి కెటిఆర్ అప్పట్లో నెల్వల పల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని హామి ఇచ్చినప్పటికీ కూడా ఇంటినిర్మాణాలు పూర్తి కాకపోవడంలో ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనికితోడు చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న 25 ఇండ్లు , అనాజిపురం గ్రామంలో నిర్మించిన 25ఇండ్లు నిర్మాణం పూర్తి అయినా పంపిణి జరగకపోవడంతో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తి అయిన ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారడంతో ఇందుకేనా వీటిని నిర్మించిందని మండిపడుతున్నారు. రాజకీయ స్వలాభం కోసమే ఇండ్ల పంపిణి జరగటం లేదనే విమర్శలూ వినిపిస్తూన్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అర్హులైన లబ్దిదారులకు ఇళ్లు పంపిణి చేయాలని కోరుతున్నారు.

**ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

.... గొడ్డటి మధు (నెల్వలపల్లి గ్రామం)



నెల్వలపల్లి గ్రామంలో 20 ఇండ్ల పనులు ఇద్దరి నేతల మధ్య ఏర్పడిన వివాదంతో సంగంలో ఆపారు. అప్పట్లో కెటిఆర్ మా గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని చెప్పినా, స్థానిక నాయకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించి డబుల్ బెడ్‌రూం పనులు ఆర్థాంతరంగా ఆపడం సరికాదు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలి.

**డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణి చేయాలి:**

ఫోటో:3(బొడ్డు మహేష్ చింతపల్లి)



చింతపల్లి మండల కేంద్రంలో 25 డబుల్‌బెడ్రూం ఇండ్లు పూర్తి అయి ఏండ్లు గడుస్తున్నా పంపిణి చేయకపోవడంతో ఇండ్ల తలుపులు,కిటికీలు, అద్దాలు పగులగొట్టి అసాంఘిక కార్యక్రమాలకు విని యోగిస్తున్నారు.అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అర్హులైనవారిని గుర్తించి ఇండ్లను పంపిణి చేయాలి.